RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 155 | మంగళవారం, 24 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

ఫోన్ చేసి మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అందుబాటులో లేకపోడంతో దీపాదాస్ మున్షీని కలిసి మాట్లాడిన చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌లో కలిశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారన్న సమాచారంలో ఆయన గాంధీభవన్ వెళ్లారు. కానీ ఆయన వచ్చిన సమయంలో పీసీసీ అధ్యక్షుడు మీడియా సమావేశంలో ఉన్నందున దీపాదాస్ మున్షీని కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ చంద్రశేఖర్ రెడ్డికి కాల్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డికి దీపాదాస్ మున్షీతో అంతగా పరిచయం లేకపోవడంతో కొద్దిసేపు మాట్లాడి వెళ్లిపోయారు.



## యూపీలో భారీ ఎన్‌కౌంటర్

- హతమైన ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు..
- పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ పోస్ట్‌పై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు
- ఎన్‌కౌంటర్ తర్వాత నిందితుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్ల, రెండు గ్లోక్ పిస్టల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం

## సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు

- శ్రీతేజ్‌కు రూ.50లక్షల చెక్కు అందించిన మైత్రీ మూవీస్
- అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండించిన కోమటిరెడ్డి
- శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందన్న మంత్రి
- కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించిన మైత్రీ మూవీస్ నిర్మాత నవీన్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండించిన మంత్రి



హైదరాబాద్

సంధ్య థియేటర్లో జరిగిన ఘటన అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలను చేసి రాద్ధాంతం చేయడం మానుకోవాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సికింద్రాబాద్? కిమ్స్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్?ను పుష్ప సినీ నిర్మాత నవీన్?తో కలసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. మైత్రి మూవీ క్రియేషన్స్ తరఫున నిర్మాత నవీన్, శ్రీతేజ్? కుటుంబానికి 50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్? ఇంటిపై దాడి ఘటనపై ఆయన స్పందించారు.

అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తున్నా

అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సినీ హీరోల, నిర్మాతల ఇళ్లపై దాడి చేయడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో పోలీసు శాఖ చూసుకుంటుందని అన్నారు. తెలంగాణలో సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

# రేవంత్ మెగా హీరో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెట్టింట ప్రశంసలు

### శభాష్ రేవంత్ రెడ్డి.. అదీ దెబ్బ అంటే అని కామెంట్స్



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెట్టింట ప్రశంసలు కనిపిస్తున్నాయి. శభాష్ రేవంత్ రెడ్డి.. అదీ దెబ్బ అంటే అని కామెంట్స్ వినపడుతున్నాయి. నిజానికి నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో నిజాలను ఎవరు అంగీకరించినా.. అంగీకరించకపో యినా అందులో నూటికి నూరుపాళ్లు నిజం ఉంది. ఒక ప్రాణం విలువను సినిమా టిక్కెట్ ను చించినట్లు చించి అవతలపడేయడం ఎంత వరకూ సమంజసం అని కూడా కొందరు ప్రశ్నిస్తున్నారు. టాలీవుడ్ లో హీరోలను, అందులోనూ మెగా కుటుంబాన్ని ఎదుర్కొనాలంటే ఎంతో కొంత ధైర్యం కావాలి. మెగా ఫ్యాన్స్ ను రాజకీయంగా దూరం చేసుకోవడానికి కూడా ఏ రాజకీయ పార్టీకి చెందిన నేత సాహసించరు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం అంతటి ధైర్యాన్ని ప్రదర్శించారు. రేవంత్ ను పొగడ్తలతో ముంచెత్తడం కాదు కానీ.. ఒక సినిమాకు సంబంధించి బెనిఫిట్ షో కు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. టిక్కెట్ ధరలు భారీగా పెంచుకోవడానికి అంగీకరించిందీ ప్రభుత్వమే. కానీ అప్పుడు నిజానికి సినిమా హీరో ఏం చేయాలి? లేదా టాలీవుడ్ ఏం చేయాలి? ఒక పదకొండు గంటలు జైలులో అదీ న్యాయస్థానం రిమాండ్ విధిస్తే ఉండి వస్తే ప్రపంచమే మునిగిపోయినట్లు, ఇక ఎంతో అన్యాయం జరిగినట్లు అంతా ఒక్కటై అల్లువారి ఇంటికి పెద్దల నుంచి పిల్లల వరకూ క్యూ కట్టారు. సానుభూతి ప్రకటించారు. .

## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం



హైదరాబాద్

సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. అయితే ఈ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర - మిగతా3లో

## మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రం ధ్వంసం

భద్రాచలం /చర్ల, తెలంగాణ సేన న్యూస్ :ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా, తర్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి పల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతా బల గాలు ధ్వంసం చేశాయి. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, తయారీకి ఉపయోగించే పరికరాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో రెండు ఆయుధాలు తయారీ కేంద్రాలు భద్రతా బలగాలు స్వాధీనం చేసుకోగా ఇంకా ఎన్ని కేంద్రాలు ఉండి ఉంటాయనే కోణంలో కేంద్ర నిఘా విభాగం దర్యాప్తు చేస్తుంది.



## వందే భారత్ తొలి స్లీపర్ రైలు వచ్చేస్తోంది..!

- ట్రయల్ తర్వాత రైళ్ల వివిధ నగరాల మధ్య రాకపోకలు
- భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్
- దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు
- ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలు



## షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు.
- గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు.



తెలంగాణ సేన

# సంపాదకీయం


## వచన కవిత్వ మూలాల అన్వేషణలో శిష్ట్లా దొరికాడు!



తెలుగులో మొదటిసారి వచన కవిత్వం రాసిన శిష్ట్లా ఉమా మహేశ్వరరావు (1909 – 1953) కథలు, కవిత్వం, గేయాలు, నాటికలు, వ్యాసాలతో కలిపి మొత్తం 800 పేజీల పుస్తకం 'శిష్ట్లా ఉమామహేశ్వరరరావు సర్వలభ్య సాహిత్యం' ఇటీవల విడుదలైంది. ఏటుకూరి ప్రసాద్, యామిజాల ఆనంద్‌ల సంపాద కత్వంలో వచ్చిన ఈ పుస్తకంలో శిష్ట్లా రచనలతోపాటు, శిష్ట్లాపై సమకాలీన రచయితలూ, కుటుంబ సభ్యులూ రాసిన రచనలను కూడా జత చేసి ఈ పుస్తకాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా సంపాదకుల్లో ఒకరైన ఏటుకూరి ప్రసాద్‌తో వివిధ '3 ప్రశ్నలు'. 1998లో ఆయన కవిత్వాన్ని మొదట ప్రచురించాం. అప్పట్లో కొందరు శిష్ట్లానే మొదటి వచన కవిత్వం రాశాడని అనేవారు కానీ, నాకేం సాక్ష్యం దొరకలేదు. ఆ తర్వాత ప్రయత్నం చేస్తే 'విష్ణుధనువు', 'నవమి చిలుక' పుస్తకాలు దొరికాయి. వాళ్లూవీళ్లూ ఆయనపై రాసిన వ్యాసాలు కొన్ని దొరికాయి. అవన్నీ కలిపి 1998లో 'శిష్ట్లా ఉమామహేశ్వర రావు కవిత్వ సమాలోచనం' అని పేరు పెట్టి వేశాం. ఆ తర్వాత ఇంకేం రాశాడా అని నేనూ, యామిజాల ఆనంద్ వెతకటం మొదలు పెట్టాం. మరికొన్ని కవితలు, చిన్నపిల్లల పాటలు, నాటికలు, వ్యాసాలు దొరికాయి. వీటికి ఆయన రాసిన 'సిపాయి కథలు', మరికొన్ని కథలు కూడా కలిపి 2016లో నవచేతన పబ్లిషింగ్ హౌస్ ద్వారా 'శిష్ట్లా ఉమామహేశ్వరరావు రచనలు' పుస్తకాన్ని తెచ్చాం. తర్వాత వెతికేకొద్దీ గత సంపుటంలో రాని చాలా కథలు, పాటలు, నాటికలు, వ్యాసాలు దొరుకుతూనే ఉన్నాయి. అలాగే శిష్ట్లాపై ఇతరులు రాసిన వ్యాసాలు కూడా మరిన్ని దొరికాయి. అవీ తీసుకున్నాం. ఈ సంపుటం కోసం జరిపిన అన్వేషణలోనే శిష్ట్లా జర్నలిస్ట్‌గా కూడా పని చేశారన్న విషయం మాకు తెలిసింది. ఆయన బరంపురం నుంచి ఒక పిల్లల మేగజైన్ ఎడిట్ చేశాడు. 'జమీన్ రైతు' పత్రికలో 'బెజవాడ లేఖలు' పేరుతో రాజకీయ వ్యంగ్య వ్యాసాలు రాశాడు. ఇవన్నీ కలిపితే మొత్తం రెండు వందల పేజీలు అదనంగా చేరాయి. అలా ఇదిగో 800 పేజీల పుస్తకం అయ్యింది. ఈ పుస్తకం వేసిన తర్వాత కూడా కొత్తగా రెండు కథలు దొరికాయి! ఇదంతా మొదలుపెట్టింది ఆయన మీద ఆసక్తితో కాదు. వచన కవిత మొదట రాసింది ఎవరూ అనే నా అన్వేషణలో ఆయన దొరికాడు. ఈ పుస్తకంలో చూస్తే ఆయన సమకాలికులు అందరూ చెప్పిన మాట ఒకటే%–% ఆయనే వచన కవితకు ఆద్యుడూ అని. తల్లావజల శివశంకర శాస్త్రి శిష్ట్లాను "అత్యాధునిక కవుల్లో పూర్వుడు" అంటాడు. శ్రీశ్రీ కూడా "మా కవితలన్నీ ఇంకా పత్రికల్లో ఉండగానే శిష్ట్లా కవిత్వం అప్పటికే పుస్తకంగా వచ్చేసింది" అంటాడు. శ్రీరంగం నారాయణ బాబు కూడా అదే మాట అంటాడు. ఇలా శిష్ట్లా సమకాలీ కులు అందరూ ఆయన గురించి ఏమన్నారో కూడా ఈ పుస్తకంలో పెట్టాం. అలాగే కుటుంబ సభ్యులని కూడా వెతికి పట్టుకున్నాం. వారి ద్వారా అనేక కొత్త విషయాలు కూడా తెలిశాయి. శిష్ట్లా బెనారస్‌లో ఎమ్మే చదివాడు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ సభలన్నీ లక్నో లోనూ అలహాబాద్ లోనూ జరిగేవి. శిష్ట్లా వాటన్నిటికీ హాజరు అవుతుండేవాడు. అక్కడ ఆయన ఇంగ్లీష్ మాట్లాడితే "దొరలకంటే బాగా మాట్లాడుతున్నాడే" అనేవారట. ఈ విషయాన్ని కుటుంబసభ్యులు చెప్పారు. ఈ పుస్తకానికి రచనలు వెతికిపెట్టడంలోనూ, శిష్ట్లా కుటుంబ సభ్యులను కాంటాక్ట్ చేసి వివరాలకు సేకరించడంలోనూ నా సహసంపాదకుడు యామిజాల ఆనంద్ కృషి మరువలేనిది. శిష్ట్లా హొమోసెక్సువల్. శ్రీశ్రీ చెప్తాడు కూడా ఒకచోట%–% మేమంతా మాట్లాడుకునే సమయంలో ఏదో కోపం వచ్చి శిష్ట్లా లోపలికి వెళ్లాడూ, అతని వెంబడి ఒక నలుగురు అబ్బాయిలు లోపలికి వెళ్లారూ అని. కొడవటిగంటి "అతనో వెలివేయబడ్డ మనిషి" అంటాడు. ఈయన చనిపోయిన తర్వాత స్వయంగా తండ్రే "ఎవ్వరూ అతని దహనకాండకు పోవద్దూ" అని చెప్పాడట. శిష్ట్లా సోదరుడి వరసయ్యే ఎస్వీ నరసింహం స్వయంగా నాతో అన్నాడు, "ఉమ్మాయిని గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదీ" అని. అయితే నేనేమంటానంట – మనిషిగా ఆయన గురించి తక్కువే మాట్లాడినా, ఆయన సాహిత్యం గురించి చాలా మాట్లాడాలి. శ్రీశ్రీలో కూడా లేనివిధంగా సాహిత్యపరంగా అనేక ప్రక్రియల్లో ప్రవేశం ఉంది శిష్ట్లాకు.

# తొల్సూరి బిడ్డను ఎత్తుకున్నంత సంబురం






దేశంలో ఎమర్జెన్సీ తర్వాత మేధావులకు కలిగిన కొత్త వెలుగులో నేను స్పష్టమైన ప్రజా కోణం నుంచి కవిత్వం రాస్తూ వస్తున్నాను. నాకున్న ఆర్థిక పరిస్థితి వల్ల 1976 నుండి 1985 మధ్య రాసిన కవిత్వాన్ని ప్రచురించ లేకపోయాను. అయితే 1987 నుండి 1993 వరకు వివిధ పత్రికలలో రాసిన కవిత్వాన్ని 'పాతాళ గరిగె' పేరుతో పుస్తకంగా తీసుకువచ్చాను. ఈ పుస్తకం ప్రచురించడం వెనుక ఉన్న ముచ్చటను మీతో పంచుకోవాలి. సిరిసిల్లలో ఉన్న అర్బన్ బ్యాంకులో నా పేరు మీద, నా భార్య రమ పేరు మీద రెండు అకౌంట్ల పేరున రూ.5000 చొప్పున అప్పు తీసుకొని ఈ పుస్తకాన్ని ప్రచురించాను. అలాగే నా ఆత్మీయ మిత్రుడు నలిమెల భాస్కర్, అతని భార్య సావిత్రి కూడా ఒక్కొక్కరు రూ.5000 చొప్పున రుణం తీసుకొని 'పది ఉత్తమ మలయాళ కథలు' ప్రచురించారు. నా మొదటి పుస్తకం చేతుల్లోకి తీసుకున్నప్పుడు తొల్సూరి బిడ్డను ఎత్తుకున్నంత సంబురం కలిగింది. %–%అంటూ మనుషులు విలువల్ని కోల్పోతున్న వేదనను పలికించాను. నా మొదటి పుస్తకానికి మరో ప్రత్యేకత ఉంది. దానికి ముందుమాట నేనే రాసుకు న్నాను. మా తరం కవులకు, తర్వాతి కవులకు అది స్ఫూర్తిగా నిలిచింది. నాటి విమర్శకులకు కొత్త ఆలోచనలకు ఆస్కారం ఇచ్చింది. ఆ ముందుమాటలో నేను కవిత్వం లోకి ఎలా వచ్చాను లాంటి మాటలు కాకుండా నా చుట్టూ సమాజం అల్లకల్లోలాన్ని, గ్రామీణ ప్రాంత మట్టి మనుషుల ఆందోళనలను చిత్రీకరిస్తూ, నా కవిత్వాన్ని ఆర్థిక సామాజిక రాజకీయ నేపథ్యంలో స్వీకరించే విధంగా రాశాను. స్త్రీ బహుజన అస్తిత్వ వాదాల ప్రభావం నా మొదటి పుస్తకం లోని కవితలలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో కనిపిస్తుంది. పెట్టుబడి తడిబట్టతో ప్రజల గొంతు కోస్తున్న సమయంలో, రాజకీయాలలో డబ్బు ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్న సందర్భంలో, తెలుగు జనజీవనంలోకి నూతనంగా ప్రవేశించిన ప్రపంచీ కరణ ప్రభావాలపైన కవిత్వం రాశాను. పెట్టుబడి కేంద్రీ కృతం అవుతున్న సుదూర ప్రాంతాలకు, అరబ్బు దేశాలకు వలసలను, దూరాల దుఃఖాలను, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అమాయక ప్రజల బాధలను, అప్పుడ ప్పుడే కవిత్వంలోకి ప్రవేశిస్తున్న అనేక సందిగ్ధ సంద ర్భాలను మొట్టమొదటిసారిగా కొత్త డిక్షన్‌తో తీసుకు వచ్చాను. అప్పుడూ ఇప్పుడూ సల్ఫ్యూరిక్ యాసిడ్‌లో ముంచి తీసిన అక్షరాల తోనే కవిత్వం రాశాను. అద్దాన్నీ, ఆకారాన్నీ విభజించలేనట్లే నేను జీవితాన్నీ, కవిత్వాన్నీ వేరువేరుగా ఇప్పటికీ దర్శించలేకపోతున్నాను. స్వచ్ఛమైన గుండెల నిండా ప్రాణవాయువు నింపుకొని ఉదయపు తాజాదనంతో, నది వారసత్వంగా బహుజన ప్రజల ప్రయోజనంగా పంటపొలాలవైపు సాహిత్యంగా ప్రవహిస్తున్నాను. నా మొదటి పుస్తకం నుండి ఇప్పటి వరకు వచ్చిన 16 కవిత్వ సంపుటాలలో ఇదే చేశాను, చేస్తూనే ఉంటాను. సమాజానికి నాకు మధ్య నా కవిత్వం ఒక యానకం.

# తాలిబన్లతో తంటా




ఇస్లామిక్ ఉగ్రవాదం నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న అరబ్‌దేశాలకు తాలిబన్ల పునరాగమనం సహజంగానే ఆందోళన కలిగిస్తోంది. ఇస్లామిక్ ఉగ్రవాదుల కంచుకోట అయిన అఫ్ఘానిస్థాన్‌లోని తాజా పరిణామాలను అరబ్ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. గతంలో తాలిబన్ల ప్రభుత్వాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా గుర్తించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, పాకిస్థాన్ ఈ సారి తొందరపడడం లేదు. 1990 దశకంలో తాలిబన్లు తొలిసారి అధికారానికి వచ్చినప్పుడు వారి ప్రభుత్వాన్ని కేవలం ఆ మూడుదేశాలు మాత్రమే గుర్తించాయి. తాలిబన్ల కొత్త ప్రభుత్వాన్ని గుర్తించే విషయమై అమెరికా, ఇతర దేశాలు ఇంకా ఒక స్పష్టమైన ప్రకటన చేయలేదు. అలా చేయకున్నప్పటికీ ఖతర్‌లోని తాలిబన్ల రాజకీయ సంప్రదింపుల కార్యాలయంతో అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా సహా అనేక దేశాలు కొద్దికాలంగా నిరంతరం సంప్రదింపులలో ఉన్నాయి. చైనా, రష్యా తాలిబన్ల నూతన ప్రభుత్వాన్ని గుర్తించనున్నట్టు ఇప్పటికే పరోక్ష సంకేతాలు ఇచ్చాయి, పాకిస్థాన్, ఇరాన్, ఉజ్బెకిస్థాన్, చైనా, తజికిస్థాన్, తుర్క్మెనిస్థాన్ దేశాలు అఫ్ఘానిస్థాన్‌తో భౌగోళికంగా సరిహద్దులు కలిగి ఉన్నాయి. ఆ దేశాలలోని వివిధ తెగలతో అఫ్ఘానీ తెగలకు బంధుత్వాలు ఉన్నాయి. అఫ్ఘాన్‌తో 900 కిలోమీటర్ల సరిహద్దు కలిగి ఉన్న షియా ఇరాన్, సున్నీ ముస్లింల తాలిబన్ల ప్రభుత్వాన్ని గుర్తించడం అంత సులువు కాదు. ఇరాన్‌లో ఇప్పటికే ముప్పై లక్షల మంది అఫ్ఘాన్ శరణార్థులు ఉన్నారు. అదే విధంగా, పాకిస్థాన్‌తో అఫ్ఘాన్‌కు 2600 కిలోమీటర్ల సరిహద్దు ఉన్నది. ఆ దేశంలో కూడా ఇంచుమించు 30 లక్షల మంది సున్నీ అఫ్ఘానీ శరణార్థులు ఉన్నారు. తాలిబన్ల గుర్తింపు అనేది పాకిస్థాన్‌కు లాంఛనమే కానీ ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ సమాజ అభీష్టానికి విరుద్ధంగా వ్యవహరించేందుకు ఇస్లామాబాద్ పాలకులు సంసిద్ధంగా లేరు. అమెరికాపై తీవ్ర వ్యతిరేకత, గ్యాస్ రవాణా ప్రయోజనాల దృష్ట్యా చైనా, రష్యా మాత్రమే తాలిబన్ల పట్ల మెతకవైఖరి ప్రదర్శిస్తున్నాయి. అందరినీ కలుపుకుని వెళ్ళడమే తమ అభిమతమని తాలిబన్లు ఉద్ఘాటిస్తున్నప్పటికీ పాకిస్థాన్‌తో సహా ఏ దేశానికీ వారి మాటపై విశ్వాసం లేదు. అఫ్ఘానిస్థాన్ లోని భౌగోళిక, సామాజిక పరిస్థితుల కారణాన విభిన్నతెగలు వివిధ చోట్ల ఆధిపత్యం చెలాయిస్తాయి, పరస్పరం ఘర్షించుకునే ఈ తెగలన్నీ కలిసి సమష్టిగా ప్రభుత్వం నడపడం అనేది సునాయాసమేమీ కాదు. బలవంతుడిదే రాజ్యం అనేది అఫ్ఘానిస్థాన్‌లో ఒక మౌలిక సూత్రం. దేశవ్యాప్తంగా అధికారాలను చెలాయించ గలిగే జాతీయ పాలనావ్యవస్థ మొదటి నుంచీ కూడా అఫ్ఘాన్‌లో లేదు. రాజధాని కాబూల్ నుంచి ఒక శాసనం జారీ అయితే ఆయా ప్రాంతాలలో అది అమలు కావాలంటే తెగల నేతల ఆమోదం తప్పనిసరి. పష్తూన్, ఉజ్బెకీ, తజ్కీ, బలూచీ, హాజరా అనే ప్రధాన తెగలకు చెందిన నాయకులందరు ప్రత్యర్థుల రక్తాన్ని ఊచకోతల ద్వారా వరదనీరులా ప్రవహింపచేసిన వారే. అనేక అగ్రరాజ్యాలతో ఈ తెగల యుద్ధవీరులకు సత్సంబంధాలు ఉన్నాయి. పారిస్ నగరంలోని ఒక కూడలికి తజ్కీ తెగ గెరిల్లా యోధుడు అహ్మద్ మసూద్ పేరు ఉంది. అమెరికా నుంచి వచ్చిన విద్యావంతులు, మేధావులు హామిద్ కర్జాయి, అశ్రఫ్ ఘనీలను అఫ్ఘానీ సమాజం ఎప్పుడూ తమ నిజమైన ప్రతినిధులుగా గుర్తించలేదు. అంతర్జాతీయంగా మాత్రమే వారు అధికారిక నేతలుగా చలామణి అయ్యారు తప్ప స్థానికంగా వారెప్పుడూ తమ ఆధిపత్యం ప్రదర్శించడానికి ప్రయత్నించలేదు. కరుడుగట్టిన కక్షపూరిత విధానం, పష్తూన్ తెగ ఆధిపత్య అహంకారం, ఇస్లామిక్ ఛాందసవాదం, హింసాత్మక వైఖరి తాలిబన్ల స్వతస్సిద్ధ లక్షణాలు. ఉత్తర అఫ్ఘాన్ నుంచి మధ్య ఆసియాలోని మాజీ సోవియట్ దేశాలకు వెళ్ళే దారిలో ఇతర తెగల అధిపత్యం అధికంగా ఉంది. ప్రత్యర్థి తెగలు ఎంతకాలం సర్దుబాటు చేసుకుంటాయో కాలమే నిర్ణయిస్తుంది. ఇక స్వంత పష్తూన్లలో కూడ అనేక వర్గాలు, కీచులాటలు ఉన్నాయి. ఈ పరిస్థితులలో తాలిబన్లు ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని గుర్తించడం ప్రపంచ దేశాలకు ఒక సవాల్‌గా మారింది. ఉగ్రవాదంపై రెండు దశాబ్దాల పోరాటంలో అమెరికా వైఫల్యంపై దిగ్భ్రాంతిలో ఉన్న అరబ్‌దేశాలు ఉగ్రవాద తాలిబన్ల ప్రభుత్వాన్ని గుర్తించడం అంత సునాయాసమేమీ కాదు. అటు చైనా ఇటు పాకిస్థాన్ అంశాల కారణంగా తాలిబన్ల విషయంలో భారత్ సంకట పరిస్థితిని ఎదుర్కొంటుంది

# వాజపేయి-, విశాఖ ఉక్కు



స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమంగా ఏర్పడ్డ తొలి కాంగ్రేసేతర ప్రభుత్వ విదేశాంగ విధానం గూర్చి తెలుసుకోవడానికి సకల దేశాలు సహజంగానే ఎంతో ఆసక్తితో ఎదురు చూశాయి. విదేశాంగ విధానంలో నూతన ఒరవడికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెబుతూ, తాము నెహ్రూ విధానానికి భిన్నంగా ఏ రకమైన మార్పులు తీసుకోరావడం లేదని విదేశీ వ్యవహారాల మంత్రి అటల్ బిహారి వాజపేయి చెప్పడం సంచలనం సృష్టించింది. సోవియట్ యూనియన్‌తో మన మైత్రి యథా ప్రకారం కొనసాగుతుందని, భారత దేశ ఉక్కు పారిశ్రామిక రంగంలో రష్యా పాత్ర కించిత్ కూడా తగ్గబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్టణంలో నెలకొల్పనున్న ఉక్కు పరిశ్రమలో రష్యా మరింత కీలక పాత్ర వహించనున్నట్లుగా 1977లో పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్వహించిన దౌత్యవేత్తల సమావేశంలో వాజపేయి వెల్లడించారు.భిలాయి, బొకారో ఉక్కు పరిశ్రమల తర్వాత భారత్ సోవియట్ పై ఆధారపడడం తగ్గించి ఇతర దేశాల వైపు చూస్తున్నట్లుగా పలువురు అనుమానించారు. దీనికి తగినట్లుగా రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమలకు జర్మనీ, బ్రిటన్ సహాయం నేపథ్యంలో, జనసంఘ్ నేత, మేధావి అయిన వాజ్ పేయి సహజంగా మార్పును స్వాగతించవచ్చని పలువురు దౌత్యవేత్తలు భావించారు. అయితే ఆనాటి సోవియట్ యూనియన్ విదేశాంగ మంత్రి గ్రోమికోకు పంపిన ఒక సందేశంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఇరు దేశాల మధ్య మైత్రికి మరో వారధిగా మారనుందని వాజపేయి పేర్కొన్నారు. ఆ రకంగా ప్రారంభమైన విశాఖ ఉక్కు అనేక అవరోధాలను ఎదుర్కొంటూ నవరత్న ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటిగా ఎదిగింది. ఈ విశాఖ ఉక్కులో పని చేసిన అనుభవంతో గల్ఫ్ దేశాలకు వచ్చిన కొందరు ఇంజనీర్లు మరింత ఉన్నత స్థానాలకు ఎదిగారు. ఇక వర్తమానానికి వస్తే, వాజపేయి వారసుడిగా వచ్చిన నరేంద్ర మోదీది విభిన్న వైఖరి. పూర్తిగా ప్రైవేటీకరణ వైపు అమిత ఆసక్తి కనబరుస్తున్న మోదీ సర్కారు లాభదాయకమైన సంస్థలలో ఒకటిగా ఉన్న విశాఖ ఉక్కును విక్రయించాలని నిర్ణయించింది. అయితే ఇది విధాన నిర్ణయమని అందరు చేతులు ముడుచుకోని కూర్చోవడం విస్మయం కల్గిస్తుంది. నవరత్న ప్రభుత్వరంగ సంస్థలలో ఒకటయిన విశాఖ ఉక్కును ప్రభుత్వాలు ఎంత నిర్దయగా, వ్యూహాత్మకంగా దెబ్బతిసాయో అందరికీ తెలుసు. లక్ష్మి మిట్టల్ లాంటి భారతీయ ఉక్కు పారిశ్రామికవేత్తలు విదేశాలలో సైతం ఉక్కు రంగంలో రాణిస్తుండగా దేశంలోని ప్రఖ్యాత ప్రభుత్వరంగ సంస్థలలోని ఉక్కు పరిశ్రమలు దీవాలా తీస్తుండడం గమనార్హం. ప్రైవేటు సంస్థలకు చివరకు గల్ఫ్ దేశాలకు చెందిన కొన్ని అనామక సంస్థలకు కూడా ఖనిజ గనులను ఉదారంగా కేటాయించిన మోదీ సర్కారు విశాఖ ఉక్కుకు మాత్రం ఇనుప ఖనిజాల గనులు కేటాయించలేదు! సొంత గనులు కేటాయించక పోవడమే విశాఖ ఉక్కు మనుగడకు ఎసరు పెట్టింది. గనుల కేటాయింపు ఉన్న ప్రైవేటు సంస్థలు సగటున రూ. 1500 ముడి సరుకు కొరకు వెచ్చిస్తుండగా, కేటాయింపు లేని విశాఖ స్టీల్ రూ.7000 వరకు వెచ్చిస్తుంది. మొత్తంగా ఆ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం, ఆర్థిక నివేదికలు వగైరా నిశితంగా పరిశీలిస్తే దాని నష్టాలకు ప్రభుత్వ విధానాలు కారణం కానీ సంస్థ కాదని స్పష్టమవుతుంది. భారత్ వలే కాకుండా గల్ఫ్ దేశాలు పూర్తిగా పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తాయి, కనీసం ఆదాయపు పన్ను కూడ లేకుండాసరళీకృత విపణి వ్యవస్థ ఇక్కడ అమలులో ఉంది. భారతదేశంలో ఇనుము తదితర ఖనిజ సంపద ఉన్నట్లుగా గల్ఫ్ దేశాలలో అపార చమురు నిక్షేపాలు ఉన్నాయి. రిగ్గింగ్ మొదలు ఉత్పత్తి, విక్రయాల వరకు ప్రతిదీ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సమర్థంగా నిర్వహిసస్తూ ప్రపంచంలోనె అగ్రగామిగా నిలిచాయి. యుద్ధాలు, సంక్షోభాలు, ఆర్థిక వ్యవస్థల ఉత్థాన పతనాలు మొదలైన అనేక కీలక ఘట్టాల మధ్య కూడ ఈ సంస్థలు గణనీయమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలను పరోక్షంగా శాసించే స్థాయికి ఎదగగా భారతదేశంలో మాత్రం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక గుదిబండగా పరిగణించడాన్ని ఏమనుకోవాలి? ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణలో పాలకులకు చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, నిజాయితీ కొరవడితే ఎంత గొప్ప వాణిజ్య అవకాశాలు ఉన్నప్పటికి ప్రయోజనం ఉండదని చెప్పడానికి విశాఖ ఉక్కే ఒక నిదర్శనం.

# ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఘన సన్మానం



గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతులను శాలువాతో సత్కరించి రైతులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు నరసింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, యాదయ్య, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, అజ్గర్, బాలు, బాలా గౌడ్, గణేష్, జమీర్ బేగ్, అరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడొద్దు


- ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం
- విద్యార్థుల, విద్యాసంస్థల భవిష్యత్తుకై అందరం కలిసి ముందుకు వెళ్దాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన:- రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలు, సమగ్ర శిక్ష అభియాన్ పథకం లో పనిచేస్తున్న ఉద్యోగులు, కేజీ బీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థులు చదువు మధ్యలో ఉన్నదని, ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉందని ఈ సమయంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమని బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో విద్యావ్యవస్థ నీరు గారి పోయిందని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు లేకుండానే ఇప్పుడు సమ్మె చేస్తున్న వారిపై భారం మోపి విద్యావ్యవస్థను నిర్వీర్యపరిచారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 11 వేల మంది రెగ్యులర్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశామని, ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటికీ, కాంట్రాక్టు ఉద్యోగుల ఉద్యోగ భద్రతకుకట్టుబడి ఉన్నామని తెలిపారు గతంలో ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామని, సమ్మెలో పాల్గొంటే విధుల నుంచి తీసివేస్తామని భయపెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు కాంట్రాక్టు ఉద్యోగుల శిబిరాలకు వద్ద వచ్చి మోసలి కన్నీరు కారుస్తున్నారని వారి మాయలో పడి వెనుకబడిన జిల్లాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును బజార్లోకి తీసుకురాకుండా చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని, ఉద్యోగ సంఘాలు పట్టు వీడి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సినిమాలపై విధించిన ఆంక్షలను పునః పరిశీలన చేయాలి

- తెలంగాణలోనే పూర్తిగా నిర్మించే సినిమాలకు ప్రోత్సహకాలు ఇవ్వండి
- స్కై ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్







హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : సినిమా అంటేనే వినోదం, సందేశాత్మకం అనేది ఎంత ముఖ్యమో ఎందరికో జీవనాదారం కూడ, బ్రతకలేక బ్రతుకుతున్న జీవితాలు ఎన్నో సినిమా పరిశ్రమలో ఉన్నాయి. హైదరాబాద్ సినిమా రంగానికి అనుకూలమైన స్థలము. వ్యాపారం పెరిగితే పెట్టుబడులు పెరుగుతాయి, ఆదాయవనరులు పెరుగుతుంటాయి అని స్కై ఫౌండేషన్ ఫౌండర్ %ఔ% ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు.బెనిఫిట్ షోలు, దరల పెరుగుదలలపై నిషేధం విధించారు, అది ఎందరికో నష్టం అవుతుంది. చిన్న సవరణ ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. బెనిఫిట్ షో, ధరల పెరుగుదలకు ఏ సినిమాలు దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం నుంచి ఒక లీగల్ టీం ఆ సినిమా ప్రివ్యూ ను చూసి అందులో సందేశాత్మకం లేదా వినోదాత్మకం ఉంటేనే ఆ సినిమాకు బెనిఫిట్ షో, ధరల పెరుగుదలకు అనుమతి ఇవ్వండి అని, అటు సమాజానికి మంచిని ప్రోత్సహించడంతోపాటు మంచి అవగాహనతో, సమాజానికి మంచిని పెంచేలా సినిమాలు తీయాలి అనే ఆలోచన సినిమా పరిశ్రమకు కలుగుతుందన్నారు.

సినిమాలపై విధించిన ఆంక్షలను పునః పరిశీలన చేయగలరు. తెలంగాణలోనే పూర్తిగా నిర్మించే సినిమాలకు ప్రోత్సహకాలు ఇవ్వాలని స్కై ఫౌండషన్స్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్యమంత్రికి ట్విట్టర్, మెయిల్, వాట్స్ అప్ ద్వారా సమాచారాన్ని అందించామని ఆయన పేర్కొన్నారు.

# శ్యామ్ బెనగల్ మృతి సినీ ప్రపంచానికి తీరని లోటు

- మంత్రి సీతక్క



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ప్రముఖ దర్శకుడు, నిర్మాత, రచయిత, పద్మభూషణ్ శ్యామ్ బెనగల్ గారి మరణం పట్ల పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సంతాపం తెలియజేశారు. చలన చిత్ర రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన శ్యామ్ బెనగల్ మృతి సినీ ప్రపంచానికి తీరని లోటు అని పేర్కొన్నారు. శ్యామ్ బెనగల్ కి హైదరాబాద్‌తో ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడే జన్మించి ఇక్కడే విద్యాభ్యాసం చేసిన శ్యామ్ బెనగల్ సినీరంగంలో ఏడుసార్లు జాతీయ స్థాయి అవార్డులతో పాటు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గెలుచుకుని అత్యున్నత స్థాయికి ఎదిగారని అన్నారు. అంకుర్, నిషాంత్, మంథన్, భూమిక వంటి మేటి చిత్రాలు రూపొందించి సినీ రంగంలోనే గొప్ప మార్పులు తెచ్చారని కొనియాడారు. శ్యామ్ బెనగల్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విచారణకు రండి..



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, డిసెంబరు 23 మధ్యంతర బెయిల్‌పై ఉన్న నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై మరింత లోతైన దర్యాప్తు చేసేందుకు మంగళవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆ నోటీసులో పేర్కొన్నారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మంది మీద కేసులు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చేర్చారు. అయన్ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండు విధించింది. అల్లు అర్జున్ దీనిపై హైకోర్టును ఆశ్రయించగా రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం.. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అల్లు అర్జునేనని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. అదే రోజు సాయంత్రం అల్లు అర్జున్ పత్రికా సమావేశం నిర్వహించి, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పిన విషయం విదితమే. అసలు రేవతి మరణం గురించి తనకు మర్నాటిదాకా తెలియదని.. ఆరోజు రాత్రి థియేటర్‌లో పోలీసులు తనవద్దకు రాలేదని బన్నీ చెప్పగా.. థియేటర్ నుంచి ఆరోజు రాత్రి ఆయన్ను తాము దగ్గరుండి బయటకు తీసుకువస్తున్న దృశ్యాలను పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. అల్లు అర్జున్‌ను పోలీసులు విచారణకు పిలవడం గమనార్హం. జరిగిన దుర్ఘటన గురించి మర్నాడు ఉదయం వరకూ తనకు తెలియదని అల్లు అర్జున్ చెప్పిన నేపథ్యంలో.. ఆయన్ను ఎంతసేపు విచారిస్తారు? ఏయేప్రశ్నలు అడిగే అవకాశం ఉందనే అంశం ఆసక్తికరంగా మారింది. కాగా.. ఈ కేసు విషయమై పోలీసులు అల్లు అర్జున్‌ను మంగళవారం ఒక్కరోజే కాక.. రోజూ విచారణకు పిలిచే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల సమాచారం. సంధ్య థియేటర్ దుర్ఘటన నేపథ్యంలో బెనిఫిట్ షోలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దీనిపై ఫిలిం చాంబర్ సోమవారం కీలక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు హాజరై చర్చించారు. ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని.. టికెట్ రేట్లు పెంచబోమని అంటే ఎలా అని నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. "సినిమాకు అనుకున్న బడ్జెట్‌కు మించి ఖర్చు అయినప్పుడు మాత్రమే టికెట్ రేట్లు పెంచాలని అడుగుతాం తప్ప.. ప్రతి సినిమాకూ అడగం" అని నిర్మాత నాగవంశీ అన్నారు. దీనిపై సీఎంను కలిసే ఆలోచన ఏమైనా ఉందా అని విలేకరులు ప్రశ్నించగా.. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ఆయన ఇక్కడికి వచ్చాక ముందు ఆయనతో సమావేశమై తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని నాగవంశీవెల్లడించారు. సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోదని ఆయన పేర్కొన్నారు. కాగా.. టికెట్ రేట్ల పెంపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి ప్రకటించారు. "సినిమా టికెట్ ధరలను పెంచడం వల్ల ప్రేక్షకులు కన్ఫ్యూజ్ అవుతున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం..




సికింద్రాబాద్ కు చేరాల్సిన కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు ఈరోజు ఇంకా రాలేదు. దీంతో ఈ ట్రైన్ కోసం చూస్తున్న ప్రయాణికులు అలాగే వేచి చూస్తున్నారు. అయితే ఈ ట్రైన్ ఆరు గంటల ఆలస్యంగా నడుస్తుందని అధికారులు తెలిపారు. ఈ రైలు తిరుపతి నుంచి సికింద్రాబాద్ మీదుగా ఆదిలాబాద్‌కి వెళ్లాల్సి ఉంది. రైల్వే ట్రాక్‌పై పలు మార్పుల కారణంగా రైలు ఆలస్యం అవుతుందని అధికారులు ప్రకటించారు. దీంతో ఈ ట్రైన్ కోసం వచ్చి టిక్కెట్లను తీసుకున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు. అధికారులు ఈ ఆలస్యం గురించి వివరించారు. రైల్వే ట్రాక్ పనుల కారణంగా ప్రస్తుత సమయంలో పలు మార్పులు అవసరం అవుతున్నాయని చెప్పారు. అందువల్ల సమయానికి కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు రావడం కష్టం అయ్యిందన్నారు. అధికారులు ప్రస్తుత పరిస్థితిని చెక్ చేస్తూ, రైలు త్వరగా ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు ప్రస్తుత పరిస్థితిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే సికింద్రాబాద్‌లో ఈ ట్రైన్ ఆలస్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఏవైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారా అనే దానిపై సమాచారం లేదు. ఈ ట్రైన్ ఆలస్యం వల్ల ఇతర రైలు ప్రయాణాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నేడు రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులు ఆయా ట్రైన్ల సమయాలను క్రమం తప్పకుండా చూసుకుని ప్రయాణం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

### పండుగల నేపథ్యంలో 12 ప్రత్యేకరైళ్లు

క్రిస్మస్, మహాకుంభ మేళా పండుగలను పురస్కరించుకొని వివిధ ప్రదేశాలకు 12 ప్రత్యేకరైళ్లను నడపుతున్నట్లు దక్షిణమధ్యరైల్వే సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

# వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి



మహుబాబాద్ టౌన్ (తెలంగాణ సేన) డిసెంబర్ 23 మూడు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు 12000 జీవన భృతి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న,అన్నారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక, సంఘం ~రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్,కు, వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ ,కాంగ్రెస్, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల,జీవన,వృతి,ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి ఉపాధి కరవై పట్టణాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలుకు నిర్దిష్టమైన కార్యక్రమం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసిన ప్రకటన ఆచరణలో అమలు చేయాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతలు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడానికి విధివిధానాలను ప్రకటించి పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బడపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు మాస్ లైఫ్ మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు...

# సెకనుకు రెండు బిర్యానీల డెలివరీ..

హైదరాబాద్ సిటీ: ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ ఈ ఏడాది తమ ప్లాట్‌ఫామ్‌పై భారతీయులు ఏ విధంగా ఫుడ్‌ను శోధించారో తెలుపుతూ 9వ ఎడిషన్ నివేదికను 'హౌ ఇండియా స్విగ్గీడ్' శీర్షికన విడుదల చేసింది. ఈ ఏడాది 8.3 కోట్ల(83 మిలియన్) బిర్యానీలను స్విగ్గీలో ఆర్డర్ చేశారు. నిమిషానికి సుమారు 158 ఆర్డర్లు, సెకనుకు రెండు బిర్యానీలను ఆర్డర్ చేశారట. స్విగ్గీ తొమ్మిదేళ్లుగా విడుదల చేస్తున్న నివేదికలో బిర్యానీ రారాజుగా నిలవడం విశేషం. బిర్యానీ తరువాత అల్పాహార విభాగంలో దోశ నిలిచింది. ఈ ఏడాది 2.3 కోట్ల దోశలను ఆర్డర్ చేశారు. స్నాక్స్ విభాగంలో చికెన్ రోల్ అని చెబుతోంది అధ్యయనం. దీనిని 24.8 లక్షల మంది ఆర్డర్ చేశారని, పొటాటో ఫ్రైలను 13 లక్షల మందికి పైగా ఆర్డర్ చేశారని వెల్లడించింది. ఈ సంవత్సరం జనవరి నుంచి నవంబరు 22 వరకు అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా నివేదిక రూపొందించామని స్విగ్గీ వెల్లడించింది. బెంగళూరులో ఓ భోజన ప్రేమికుడు ఒకే ఆర్డర్‌లో ఏకంగా 49,900 రూపాయల విలువైన పాస్తా కొనుగోలుతో రికార్డు సృష్టించాడు. ముంబైకు చెందిన ఓ ఆహారాభిమాని 3 లక్షల రూపాయలను ఒకే రెస్టారెంట్ నుంచి చేస్తే, ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి అత్యధికంగా 1.22 లక్షల రూపాయలను సింగిల్ ఆర్డర్‌లో పొదుపు చేయడం విశేషం.

# బిజెవైఎం ఆధ్వర్యంలో టోర్నమెంట్



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ సికింద్రాబాద్ కంట్రోమేంట్ లో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని బీజేవైఎం మహంకాళి జిల్లా సికింద్రాబాద్ కంట్రోమేంట్ ఆధ్వర్యంలో నేడు 24 మరియు 25 బీజేవైఎం ప్రెసిడెంట్ మహేందర్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి బాజాప అధ్యక్షుడు కిషన్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక పలువురు బిజెపి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు.

తెలంగాణ సేన


# రేవంత్ మెగా హీరో

-మొదటిపేజీ తరువాయి

పదకొండు గంటలు జైలులో ఉండి వస్తేనే ఇంతటి సానుభూతి కనిపిస్తే, ఇక ప్రాణం పోయిన కుటుంబానికి కనీసం ఓదార్పు లేకపోవడం సిగ్గు చేటు కాదా? అన్న ప్రశ్నకు టాలీవుడ్ లో ఎవరైనా సమాధానం ఇస్తారా? అంటే అదీ లేదు.సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తతడంతోనే అల్లు అరవింద్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. నిజానికి హీరో యిజం అంటే ఏంది? జనం వెంట నడవాలి. అంతే కాని జనాన్ని తొక్కుకుంటూ పరుగులు పెట్టడం కాదు. ఒక్క పుష్ప సినిమా బెనిఫిట్ షోతో జరిగిన మరణం ఇంతటితో ఆగిపోదు. డబ్బుల కోసం భవిష్యత్ లో కూడా ప్రీ రిలీజ్ ఫంక్షన్ల పేరుతో ఫ్యాన్స్ ను ఎక్కడినుంచో రప్పించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడి ముద్దులు గాల్లో పెట్టేసి వెళ్లిపోతారు. కానీ దూర ప్రాంతం నుంచి బస్సుల్లో, లారీల్లో, వాహనాల్లో వచ్చి అనేక మంది ప్రమాదాల బారిన పడి మరణించినా వారికి పట్టదు. వారికి బాక్సాఫీస్ వద్ద కరెన్సీ నోట్లు కలెక్షన్ల రూపంలో కనిపించాలే తప్ప, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఎవరు పట్టించుకోరు. ఒక స్టేట్ మెంట్ తో దులిపేసుకుపోవడం సినిమా ఇండస్ట్రీలో సర్వసాధారణమయింది.అందుకే రేవంత్ రెడ్డి అందులో ఏం తప్పులేదు. ఆయన నిజంగా మానవత్వంతో ఒక నేతగా జనం ముందు నిజమైన హీరోగా నిలిచాడనే చెప్పాలి. ఎందుకంటే టాలీవుడ్ తో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడం అని ప్రతి రాజకీయ నాయకుడికి తెలుసు. కానీ రేవంత్ రెడ్డికి తన రాజకీయ భవిష్యత్ ను పక్కన పెట్టి ఆయన తీసుకున్న నిర్ణయం శభాష్ అని చెప్పాలి. సరిపోదు. ఆ గట్స్ కేవలం పాలిటిక్స్ లో కొందరికే ఉంటుంది. అటువంటి గుండె ధైర్యం ఉన్న నేతల్లో రేవంత్ ఒకరిగా నిలిచిపోతాడు. వెండితెర మీద చూసి ఎగిరి గంతేసే ఫ్యాన్స్ సంగతి పక్కన పెడితే సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకూ అంతా రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు. అందుకే ఇక బెన్ ఫిట్ షో ఉండవు.. ధరల పెంచము అన్న రేవంత్ నిర్ణయానికి యావత్ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఫిదా అవుతున్నారు. శభాష్ రేవంత్.

మరో వైపు అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు. కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప2 ప్రీమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

# దిశా, దశ లేకుండా కమలం,...



**హైదరాబాద్ :** శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు.ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్ గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోకపోడం పార్టీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది.అధిష్టానం కేవలం పైడీ రాకేష్ రెడ్డి, రాజాసింగ్ ల అభిప్రాయాలు మాత్రమే వారికి పదవి ప్రతిపాదన పెట్టిన సందర్భంగా పార్టీ పెద్దలకి, వారికి మధ్య చర్చ జరిగిందంటున్నారు. పైడి రాకేష్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి అధిష్టానం ఆఫర్ చేస్తే.. ఆయన నిరాకరించారంట. అధ్యక్ష పదవి ఇస్తానంటే కేవలం మూడు జిల్లాలకే ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వాలని అడిగారంట. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని, సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట.అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమెంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుండటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా? అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

# గజానికి 81 వేలు,...



**హైదరాబాద్ :** నగరంలో మెట్రో రైలు నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే.. మెట్రో మార్గాలను నిర్ణయించగా, అక్కడ సేకరించనున్న ఆస్తులకు సంబంధించిన ఆస్తులకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో మార్గంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనున్న ఆస్తులకు చెల్లించాల్సిన పరిహారంపై హైదరాబాద్ కలెక్టర్ నిర్ణయం ప్రకటించారు. దీంతో.. మెట్రో మార్గంలో నిర్మాణాలకు మరో ముందడుగు పడినట్లు అయ్యింది.ఓల్డ్ సిటీలో మెట్రో మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ వేగవంతం అయిందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హెచ్ ఏ ఎం ఎల్ అధికారులు ప్రభావిత ఆస్తుల యజమానులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారని తెలిపారు. తదనుగుణంగా.. సేకరించే ఆస్తుల నష్టపరిహారం చదరపు గజానికి రూ.81,000/- గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు.. ఆస్తులకు చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు.ఫేజ్-2లో భాగంగా.. కారిడార్ ఎఎ- ఎమ్ జీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 800 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని తెలిపిన అధికారులు.. వాటిని సేకరించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత ఆస్తుల యజమానులతో చర్చలు జరిపి ఒక చదరపు గజానికి రు.81,000/- మేర చెల్లింపులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే.. చాలా మంది ఈ ఒప్పందానికి అంగీకరించారని తెలిపిన అధికారులు.. వారంతా మెట్రో భవన్, రసూల్ పురా, బేగంపేట్ లోని కార్యాలయాలకు వెళ్లి అంగీకార పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. యజమానుల అంగీకారం తర్వాత పదిరోజుల్లోనే నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందిస్తామని తెలిపారు.మిగిలిన ఆస్తుల యజమానులు కూడా వీలైనంత త్వరలో తమ అంగీకార పత్రాలను ఊంఓఒ కార్యాలయానికి అందజేస్తే వారికి కూడా నష్టపరిహారాన్ని చెక్కుల ద్వారా చెల్లిస్తామని ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మెట్రో విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని ధృడ నిశ్చయంతో ఉన్నారని అందుకు అనుగుణంగా పాత నగరంలో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నామని తెలిపారు.మెట్రో ప్రయాణికుల కోసం ప్రత్యేక ధరలతో ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించడానికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్‌తో.. రాపిడో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలలో ఇదొక ముఖ్యమైన చొరవ అని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ప్రయాణీకులను తమ గమ్యాలకు చేర్చే రాపిడో లాంటి వాహన సేవలు మహిళలకు కూడా తగు ప్రాధాన్యత కల్పించి, వారిని కూడా పైలట్ లుగా భాగస్వామ్యులయ్యేలా కృషి చేయాలని సూచించారు. దీని వల్ల మహిళలలో భద్రత భావం పెరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ



**హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభిష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు



-మొదటిపేజీ తరువాయి

సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై ప్రతినిత్యం ఆరా తీస్తున్నారన్నారు. శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు.

“సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం నిశితంగా పరిశీలించింది. ఈ విషయాన్ని రాజకీయం చేయడం మానుకోవాలి. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం, దూషించడం సరికాదు. ఇళ్లపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవు. సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తాము. బండి సంజయ్, కిషన్ రెడ్డి, కేటీఆర్?లు ఈ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. రేవతి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చలేము. బాలుడు శ్రీ తేజ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి. శ్రీ తేజ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది.. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది”

## గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

-మొదటిపేజీ తరువాయి

వాస్తవాలు తెలియలాని సీఎం అసెంబ్లీలో మాట్లాడారు : మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్న దానిపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను బీజేపీ జాతీయ నేతల నుంచి రాష్ట్ర నేతల వరకు ప్రొలాంగ్ చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యూపీలో స్వామీజీ ప్రోగ్రాం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 100మంది చనిపోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని పేర్కొన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. బండి సంజయ్, పురందేశ్వరి, అశ్విని వైష్ణవ్, లక్ష్మణ్ పీఎం రిలీఫ్ ఫండ్స్ నుంచి రూ.కోటి బాధిత కుటుంబానికి ఎందుకు ఇప్పించలేదని నిలదీశారు.

## మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం.. ఏంటంటే..

**వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు**

**భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ**

**హనుమకొండ :** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

**ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...**

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# పాత కారును విక్రయిస్తున్నారా?



చాలా మందికి కారు కొనుగోలు చేయాలనే కల ఉంటుంది. కొందరేమో వారి వద్ద ఉన్న పాత కారును అమ్మేసి కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. అయితే మీ పాత కారు మంచి ధరకు అమ్ముడు పోవాలంటే కొన్ని ట్రిక్స్‌ను పాటించడం మంచిదంటున్నారు టెక్ నిపుణులు. అప్పుడే మీ పాత కారుకు అద్భుతమైన రేట్ వచ్చే అవకాశం ఉంటుంది.. మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము. మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము. మీడియా నివేదికల ప్రకారం.. దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెట్రో ధరలు నిరంతరం పెరగడమే ఇందుకు కారణం. మీరు కూడా మీ కారును విక్రయించాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా మీరు కారుకు మంచి ధరను పొందవచ్చు. మీ కారును కండీషన్‌గా ఉంచుకుంటే ఎవరికైనా విక్రయించవచ్చు. డీలర్‌కు విక్రయించవచ్చు లేదా డీలర్‌షిప్‌కు తిరిగి ఇవ్వవచ్చు. కారు రూపురేఖలతోనే ఫస్ట్ ఇంప్రెషన్ ఏర్పడింది. కారు రూపాన్ని చూడటం ద్వారా ఒక నమ్మకం ఏర్పడుతుంది. దాని ఆధారంగా అతను దానిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటాడు. అందువల్ల మీరు మీ కారు లోపలి, వెలుపలి భాగాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. దీనితో మీరు మీ కారును అమ్మడం ద్వారా మంచి డబ్బు పొందవచ్చు. కారును ఎప్పటికప్పుడు సర్వీస్ చేయాలి. ఇంజన్ ఆయిల్, కూలెంట్ టాప్-అప్, ఫ్యూయల్ ఫిల్టర్‌ని క్రమం తప్పకుండా మార్చాలి. ఇది కారును మంచి స్థితిలో ఉంచుతుంది. ఇది మంచి ధరను పొందే అవకాశాలను పెంచుతుంది. కొన్నిసార్లు మీరు కారుపై ఉన్న చిన్న పాటి గీతలు మీ కారు ధరను తగ్గించేలా చేస్తాయి. మీరు కారును విక్రయించడానికి వెళ్ళినప్పుడు, గీతలు ధరను మాత్రమే తగ్గిస్తాయి. చిన్న చిన్న డెంట్లను వెంటనే సరిచేయండి.




# మీ పీఎఫ్ ఖాతాలో వడ్డీ వచ్చిందా?

ఉద్యోగుల భవిష్యత్తు, ఆర్థిక భద్రత కోసం మినిస్ట్రీ ఆఫ్ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ కింద ప్రతి ఉద్యోగికి పీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. జీతం నుంచి నిర్ణీత మొత్తం పెన్షన్ కింద జమ చేసి ప్రతి నెలా ఈ ఖాతాలో చేరుస్తారు. అయితే ఇందులో ఉద్యోగితో పాటు సంస్థ కూడా జీతంలో 12 శాతం జమ చేస్తుంది. ఇది తమ పీఎఫ్ ఖాతాలో జమ అయిందో లేదో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం మంచిది. దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ పథకాన్ని తీసుకొచ్చింది. నెలవారీ జీతం నుంచి 12 శాతం ప్రభుత్వం తీసుకుంటుంది. అలాగే ఉద్యోగి పని చేసే సంస్థ నుంచి కూడా అతని జీతంలో 12 శాతం తీసుకుంటుంది. అంటే ఉద్యోగి ఖాతా నుంచే కాకుండా కంపెనీలు కూడా అదే మొత్తాన్ని ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో జమ చేస్తాయి. ఉద్యోగులు తమ అవసరాల కోసం ఎప్పుడైనా ఈ డబ్బును ఉపసంహరించుకోవచ్చు, ఇది ఉద్యోగుల భవిష్యత్తు కోసం ఈ స్కీమ్‌కు జమ చేస్తారు. ఒక వేళ ఉద్యోగి తన పని జీవితంలో ఈ డబ్బును డ్రా చేయకపోతే, పదవీ విరమణ తర్వాత పెన్షన్‌గా తీసుకోవచ్చు. ఈ వ్యవధిలో మొత్తం డబ్బు పీఎఫ్? ఖాతాకు జమ చేయడమే కాకుండా దానిపై వడ్డీ కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రతినెలా ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో డబ్బులు జమ అవుతుండగా, ప్రభుత్వం వడ్డీ కూడా చెల్లిస్తుంది. దీని ప్రకారం ఈపీఎఫ్‌వో ప్రస్తుతం 8.25 శాతం వరకు వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీని ఉద్యోగుల పీఎఫ్ ఖాతాకు ఏడాదికి ఒకసారి చెల్లిస్తుండగా, 2024 సంవత్సరానికి వడ్డీ చెల్లించినట్లు సమాచారం. కాబట్టి, పీఎఫ్ ఖాతాలో వడ్డీ వచ్చిందో లేదో తెలుసుకోవడం ఎలాగో వివరంగా చూద్దాం. పీఎఫ్ వినియోగదారులకు సులభమైన అనేక రకాల సేవలను ప్రభుత్వం అందిస్తుంది. బ్యాలెన్స్, వడ్డీని ఎప్పటికి అప్పుడు చెక్ చేసుకునేందుకు ఈపీఎఫ్‌వో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సేవలను అందిస్తుంది. ఆన్‌లైన్ సేవలను ఉమాంగ్ యాప్ లేదా ఈపీఎఫ్‌వో అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేయవచ్చు. మీరు ఆఫ్‌లైన్‌లో తెలుసుకోవాలనుకుంటే ఈపీఎఫ్?వో అధికారిక నంబర్‌ను సంప్రదించవచ్చు. అత్యవసర సమయాల్లో పీఎఫ్ ఖాతా నుంచి కొంత మొత్తాన్ని తీసుకోవచ్చు. ఇందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఆ విధంగానూ పీఎఫ్? డబ్బులు పొందవచ్చు. కానీ ఈ విధంగా చేస్తే పెన్షన్? మొత్తం తగ్గుతుంది. అత్యవసరమైతే తప్ప తీసుకోకుంటే పెన్షన్? మొత్తం అలాగే ఉంటుంది. ఇది మనం రిటైర్? అయిన తర్వాత ప్రతి నెలా పెన్షన్?గా వస్తుంది. చాలా మంది ఇదేమీ పట్టించుకోకుండా అవసరమైనప్పుడు పూర్తిగా విత్?డ్రా చేస్తున్నారు. పీఫ్? సొమ్మును విత్?డ్రా చేసేటప్పుడు పూర్తి వివరాలు తెలుసుకుని చేసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# మరోసారి తగ్గిన బంగారం ధర..?



దేశంలో బంగారం, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఓ రోజు తగ్గితే మరోరోజు పెరుగుతుంటాయి. తాజాగా సోమవారం నాడు దేశ వ్యాప్తంగా గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గాయి. ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుందనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. తాజాగా అంటే ఆదివారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. సోమవారం (23 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,990లుగా నమోదైంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.77,440లకు చేరుకుంది. వెండి కిలో ధర రూ.91,400లుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,990లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,440లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,990, 24 క్యారెట్ల ధర రూ.77,440లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.71,140లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,590లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,990లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,440లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,990లుకాగా, 24 క్యారెట్లు రూ.77,440లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,990లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,440లుగా ఉంది.

# 2024లో రికార్డ్ ఐపీఓలు

## ఈ వారంలో మరో మూడు ఇష్యూలు




ముంబయి : ప్రస్తుత ఏడాది 2024లో రికార్డ్ స్థాయిలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపిఒ)లు నమోదయ్యాయి. నిధుల సమీకరణలో నూతన మైలురాయిని తాకాయి. అనుకూలమైన మార్కెట్ పరిస్థితుల వల్ల రూ.1.6 లక్షల కోట్ల నిధులు సమీకరించాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా దేశ మార్కెట్ల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో రూ.27,870 కోట్ల ఐపిఒతో రికార్డ్‌ను నమోదు చేసింది. 2023తో పోల్చితే 2024లో ఐపిఒకు వచ్చిన కంపెనీల సగటు నిధుల సమీకరణ రెట్టింపై రూ.1,700 కోట్లకు చేరింది. గతేడాది ఇష్యూల సగటు మొత్తం రూ.867 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఒక్క డిసెంబర్‌లోనే 15 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల సమాచారం ప్రకారం.. 2024లో 90 తొలి పబ్లిక్ ఇష్యూలు వచ్చాయి. మొత్తంగా రూ. 1.6 లక్షల కోట్లు సమీకరించబడ్డాయి. అదనంగా వొడాఫోన్ ఐడియా ఫాలోఆన్‌ఆఫర్ రూ.18,000 కోట్లు సమీకరించింది. డిసెంబర్ 23-24 తేదీల్లో ముగియనున్న ఎనిమిది ఐపిఒలు కూడా ఇందులో ఉన్నాయి. 2023లో 57 కంపెనీలు ఐపిఒకు వచ్చి రూ.49,436 కోట్ల నిధులు సమీకరించాయి. 2021లో 63 కంపెనీలు రూ. 1.2 లక్షల కోట్లను సమీకరించాయి. "పెరుగుతున్న రిటైల్ భాగస్వామ్యం, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు, ఎఫ్‌పిఐల క్రియాశీల భాగస్వామ్యం, ప్రయివేటు పెట్టుబడులు పెరుగుదల, మౌలిక సదుపాయాలు, కీలక రంగాలపై ప్రభుత్వ కీలక దృష్టి సమిష్టిగా నిధుల సేకరణకు మద్దతును అందించాయి." అని ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ డైరెక్టర్ వి ప్రశాంత్ రావు పేర్కొన్నారు. ఈ ఏడాది అత్యధికంగా నిధులు సమీకరించిన సంస్థల్లో రూ.27,870 కోట్లతో హ్యుందాయ్ అగ్రస్థానంలో ఉండగా.. స్విగ్గీ రూ.11,327 కోట్లు, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ రూ.10,000 కోట్లు, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స రూ.6,560 కోట్లు, ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ రూ.6,145 కోట్ల చొప్పున నిధులు సమీకరించి.. టాప్‌లో నిలిచాయి. డిసెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే వారంలో మూడు కంపెనీలు ఐపిఒకు రానున్నాయి. ఇందులో బెంగళూరు కంపెనీ యునిమెక్ ఎరోస్పేస్ రూ.500 కోట్ల ఐపిఒకు ప్రకటన చేసింది. ఈ ఇష్యూ డిసెంబర్ 26వరకు తెరిచి ఉంటుంది. ఎస్‌ఎంఇ సెగ్మెంట్‌లో సోలార్91 క్లీన్‌టెక్, అన్యాపాలిటెక్ కంపెనీలు డిసెంబర్ 24, డిసెంబర్ 26న ఇష్యూకు తెరుచుకోనున్నాయి. "కొత్త సంవత్సరంలో నిధుల సేకరణ ఊపందుకోవడం మరింత వేగవంతం అవుతుందని, 2024 రికార్డు గణాంకాలను అధిగమించే అవకాశం ఉంది. 2025లో రూ.2.5 లక్షల కోట్ల ఇష్యూలు చోటు చేసుకోవచ్చని అంచనా. ఇప్పటికే 75 ఐపిఒ పత్రాలు ఆమోదం పొంది ఉన్నాయని అంచనా." అని ఈక్విరస్‌లోని ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ మునీష్ అగర్వాల్ పేర్కొన్నారు.

# బీమాపై జిఎస్‌టి తగ్గింపు వాయిదా

## పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్నులు




న్యూఢిల్లీ : జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు అంశాన్ని జిఎస్‌టి కౌన్సిల్ వాయిదా వేసింది. శనివారం జైసల్మేర్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రస్తుతం బీమా ఉత్పత్తులపై 18 శాతం పన్ను రేటు అమల్లో ఉంది. ఇది చాలా ఎక్కువని.. ముఖ్యంగా ప్రజలను బీమాకు దూరం చేసేలా పన్ను విధానం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. తాజా కౌన్సిల్‌లో దీనిపై ఆరంభంలోనే చర్చించారు. మరింత లోతైన చర్చ అవసరమని పలువురు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు మంత్రుల బృందానికి నేతృత్వం వహించిన బీహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరి తెలిపారు. రూ.5 లక్షల వరకూ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీపై జిఎస్‌టిని ఐదు శాతానికి తగ్గించాలని సామ్రాట్ చౌదరి బృందం ప్రతిపాదించింది. జనవరిలో మరోమారు మంత్రుల బృందం సమావేశం అవుతుందన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్, వ్యక్తిగత బీమా పాలసీ లేదా సీనియర్ సిటిజన్ల బీమా పాలసీ తదితర అంశాలపై మరోసారి చర్చిస్తామన్నారు. బీమా పాలసీల ప్రీమియంలపై జిఎస్‌టి తగ్గించడం వల్ల తమ ఆదాయం పడిపోతుందని పలు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారని చౌదరి తెలిపారు. రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమాపై 18 శాతం జిఎస్‌టి రేటు యథాతథంగా కొనసాగుతుంది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశే ఎదురైంది. పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్ను రేట్లను అమలు చేయాలని జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయించడం విశేషం. రుచిని బట్టి రేటు ఉంటుందని తెలిపింది. సాల్ట్ లేదా మసాలా పాప్ కార్న్ ప్యాక్ చేయకుండా అమ్మితే దానిపై 5 శాతం జిఎస్‌టి పడనుంది. ఇక ప్యాక్ చేసి అమ్మితే 12 శాతం, షుగర్ కలిపిన పాప్ కార్న్ అయితే 18 శాతం జిఎస్‌టి వసూలు చేయాలని నిర్ణయించారు. జిఎస్‌టి రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148 వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతల పానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటిపై ఉన్న 28 శాతం జిఎస్‌టిని 35 శాతానికి చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించినట్లు సమాచారం. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై నిర్ణయం వాయిదా వేయాలని కౌన్సిల్ భావించింది. పెట్రోల్, డీజిల్ చిన్న కార్లపై ప్రస్తుతం ఉన్న 12 శాతం జిఎస్‌టిని 18 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. పాత ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జిఎస్‌టి వర్తిస్తోంది.

# భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చు

CareEdge
GLOBAL RATINGS
A subsidiary of CARE Ratings Limited

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనా వేసింది. వచ్చే 2025-26లో 6.7 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్‌లో సుస్థిర వృద్ధి కొనసాగనుందని తన 2025కి సంబంధించి సెక్టార్ ఔట్‌లుక్-2025లో విశ్లేషించింది. "అంతర్జాతీయ అనిశ్చిత వాతావరణం మధ్య ప్రయివేటు మూలధన వ్యయంలో ఊహించిన స్థాయిలో కార్యరూపం దాల్చనందున దీర్ఘకాలిక పెట్టుబడుల్లో సంకోచం ఉంటుంది.
అయినప్పటికీ ద్రవ్య విధాన సడలింపు మద్దతుతో 2025లో ప్రైవేట్ పెట్టుబడిలో మెరుగుదలని ఉండొచ్చు." అని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా పేర్కొన్నారు.

# ఇసి సమగ్రతను దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర



న్యూఢిల్లీ: ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. ఎన్నికల సంఘం సమగ్రతను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదొక భాగమని విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. ఎన్నికల సంఘం సిఫారసు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని 93(2)(ఏ) నిబంధనను కేంద్ర న్యాయశాఖ ఇటీవల సవరించింది. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనలో మార్పులు చేయడం ఒక క్రమ పద్ధతిలో ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం పన్నిన కుట్రలో భాగమని విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేసేందుకు గతంలో ఎన్నికల కమిషనర్లను నియమించే ప్యానెల్ నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కేంద్రం తొలగించిందని, ఇప్పుడు హైకోర్టు ఆదేశాల తరువాత కూడా ఎన్నికల సమాచారానికి అడ్డుగోడ కట్టారని విమర్శించారు. ఓటర్ల పేర్లు తొలగింపు, ఇవిఎంలలో పారదర్శకత లోపించడం వంటి అక్రమాలపై కాంగ్రెస్ పలుసార్లు ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం స్పందించలేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని మళ్లీ రుజువు చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ కుట్రలు బయటకు రాకుండా పోలింగ్ సిసిటివి ఫుటేజ్‌ను, అభ్యర్థుల వీడియో రికార్డులను తొలగించకుండా నిషేధం విధించారని అన్నారు. ఎన్నికల కమిషన్‌ను సమగ్రతను మోడీ ప్రభుత్వం క్రమంగా దెబ్బతీయడం రాజ్యాంగం, ప్రజస్వామ్యంపై మోడీ ప్రభుత్వం దాడికి పాల్పడుతోందనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. ఈ దాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని ఖర్గే స్పష్టం చేశారు.

# తైవాన్‌కు అమెరికా సైనిక సాయాన్ని తీవ్రంగా ఖండించిన చైనా



బీజింగ్: తైవాన్ జలసంధిలో శాంతి, సుస్థిరతలను దెబ్బతీసే అమెరికా యత్నాలను చైనా తీవ్రంగా ఖండించింది. తైవాన్‌కు సైనిక సాయం, ఆయుధాల అమ్మకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. శనివారం తైవాన్‌కు 571.3 మిలియన్ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని వైట్‌హౌస్ ప్రకటించడంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆదివారం నాడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ 295 మిలియన్ల విలువైన ఆయుధాలను తైవాన్‌కు అమ్మేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం 'తైవాన్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వబోమన్న అమెరికన్ నేతలు గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించడమేనని" చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు. అమెరికా తీసుకున్న ఈ చర్య 'తైవాన్ స్వాతంత్ర్య' వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాన్ని పంపుతుందని అన్నారు. చైనాకు చెందిన తైవాన్ ప్రాంతానికి మిలిటరీ సాయం, ఆయుధాల సరఫరాలకు ఆమోదం తెలపడం ద్వారా, ఒక చైనా సూత్రాన్ని, మూడు చైనా-అమెరికా సంయుక్త ప్రకటనలను , ముఖ్యంగా 1982 ఆగస్టు 17 ప్రకటనను, చైనా సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను తీవ్రంగా ఉల్లంఘించిందని ప్రతినిధి విమర్శించారు .తైవాన్‌ను ఆయుధాలు ఇవ్వడం, తైవాన్ వేర్పాటువాదాన్ని ఎగదోయడం వంటి అమెరికా చర్యలు నిప్పుతో చెలగాటమాడడమేనని పేర్కొన్నారు. తైవాన్ అంశం చైనా కీలక ప్రయోజనాలకు సంబంధించిన అంశంగానే గాక, చైనా- అమెరికా సంబంధాలలో దాటకూడని మొదటి రెడ్ లైన్ కూడా అని నొక్కి చెప్పారు.

చైనాకు చెక్ పెట్టేందుకు తైవాన్‌ను పావుగా వాడుకోజూసే ఎలాంటి యత్నమైనా బెడిసికొట్టక తప్పదు అని ప్రతినిధి చెప్పారు. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని ప్రతినిధి చెప్పారు.



## ఎఐ సీనియర్ పాలసీ సలహాదారుగా భారతీయ అమెరికన్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ ఆదివారం భారతీయ అమెరికన్ పారిశ్రామిక వేత్త, వెంచర్ క్యాపిటలిస్ట్, రచయిత శ్రీరామ్ కృష్ణన్‌ను ఎఐ వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా నియమించారు. ట్రంప్ ఆదివారం సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్, ట్విటర్, యాహూ, ఫేస్‌బుక్, స్నాప్‌లలో ప్రొడక్ట్ టీమ్‌కు గతంలో నేతృత్వం వహించిన శ్రీరామ్ కృష్ణన్ ప్రస్తుతం వైట్‌హౌస్ ఎఐ అండ్ క్రిప్టోజార్ డేవిడ్ ఒ.సాక్స్‌తో కలిసి పనిచేయనున్నారని తెలిపారు. డేవిడ్ సాక్స్‌తో కలిసి సైన్స్ అండ్ టెక్నాలజీపై, ప్రభుత్వంలో ఎఐ విధానాన్ని రూపొందించడంలో, సమన్వయం చేయడంలో సహాయపడతారని ట్రంప్ పేర్కొన్నారు. విండోస్ అజూర్ వ్యవస్థాపక స భ్యుడిగా మైక్రోసాఫ్ట్‌లో శ్రీరామ్ తన కెరీను ప్రారంభించారని అన్నారు. ఈ నియామకానికి శ్రీరామ్ అంగీకరిస్తూ, తనకు అవకాశం కల్పించిన ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "మన దేశానికి సేవ చేయగలగడం మరియు డేవిడ్ సాక్స్‌తో సన్నిహితంగా పనిచేస్తూ అమెరికన్ నాయకత్వాన్ని కొనసాగించడం నాకు గౌరవంగా ఉంది " అని పేర్కొన్నారు.



# ఇండ్లను ఢీకొట్టి కుప్పకూలిన విమానం

బ్రెజిల్ : విమానం కుప్పకూలి ఒకే కుటుంబానికి చెందిన 10మంది ప్రయాణీకులు మృతి చెందిన విషాద ఘటన బ్రెజిల్ లో జరిగింది. బ్రెజిలియన్ సివిల్ డిఫెన్స్ అధికారుల వివరాల మేరకు... టూరిస్టులతో వెళుతున్న చిన్న విమానం అదుపుతప్పి పర్వత ప్రాంతంలోని పాపులర్ టూరిస్టు డెస్టినేషన్‌గా ఉన్న గ్రామడోలో ఇండ్లను ఢీకొట్టింది. ఆ తర్వాత బిల్డింగ్‌లోని కింది ఫ్లోర్‌లో ఉన్న మొబైల్ ఫోన్‌లు అమ్మే షాపులోకి విమానం దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ప్యాసింజర్లు అక్కడికక్కడే మృతి చెందారు. విమానం పడిన చోట బిల్డింగ్స్ లో ఉన్న మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడినవారందరినీ ఆసుపత్రికి తరలించారు. విమానంలో ఉన్న ప్రయాణికులందరూ సంఘటన ప్రదేశంలోనే మరణించారని అధికారులు తెలిపారు. ఇది పర్యాటకులకు చాలా ఇష్టమైన ప్రదేశం అని, మరికొన్ని రోజుల్లో క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఇక్కడికి టూరిస్టుల తాకిడి పెరిగిందని తెలిపారు.

# ఎన్నికల నిబంధనలకు సవరణలు తగవు

న్యూఢిల్లీ: ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను సవరించడానికి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సీపీఐ (ఎం) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వీడియో, ఇతర డిజిటల్ విచారణలు సహా ఎలక్ట్రా నిక్ రికార్డులు పొందేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని ఈ సవరణల ద్వారా హరించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించింది. ఈ మేరకు సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఎన్నికల కమిషన్ ప్రారంభంలో వివిధ రాజకీయ పార్టీలను సంప్రదించింది. మరింత పారదర్శకత కోసం ఎలక్ట్రానిక్ రికార్డులు పొందే అవ కాశాన్ని పార్టీలు, అభ్యర్థులకు కల్పించింది. ఇప్పుడు కొత్త నిబంధనలు రూపొందిస్తూ ఎన్నికల కమిషన్‌తో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని మీడియాలో వార్తలు వచ్చాయి. అనేక సంవత్సరాల నుండి వస్తున్న సంప్రదాయానికి భిన్నంగా రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపేందుకు ఎన్నికల కమిషన్ ఇష్టపడడం లేదు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు పిటిషనర్‌కు ఉన్న హక్కును ప్రశ్నించేలా ప్రభుత్వ వాదన ఉంది. అనుసరించాల్సిన విధానాల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయాన్ని ఈ వైఖరి పూర్తిగా హరించేలా ఉంది' అని పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో తెలిపింది. గతంలో త్రిపురలో జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో సీపీఐ (ఎం) ఎదుర్కొన్న అనుభవాన్ని గమనిస్తే.. రిగ్గింగ్ జరిగిందంటూ పార్టీ చేసిన ఆరోపణల కారణంగా పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రాఫిక్ రికార్డులను పరిశీలించడం జరిగింది. చివరికి రెండు నియోజకవర్గాలలోని దాదాపు సగం పోలింగ్ కేంద్రాలలో రీపోలింగ్‌కు ఆదేశించారు. నేడు ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం అంతర్భాగమై పోయింది. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ప్రయత్నం తిరోగమన చర్యే. కాబట్టి ఎన్నికల నిర్వహణకు సంబంధిం చిన నిబంధనలకు ప్రతిపాదించిన సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో డిమాండ్ చేసింది.

# మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం




కువైట్ సిటీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం లభించింది. 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను మోడీకి ఆదివారం కువైట్ ప్రభుత్వం బహుకరించింది. కువైట్ చక్రవర్తి షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జబెర్ అల్-సబాహ్ ఆహ్వానం మేరకు కువైట్‌లో రెండు రోజుల పాటు పర్యటించిన మోడీకి ఇది ఒక దేశం నుంచి వచ్చిన 20వ అంతర్జాతీయ పురస్కారం. 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' అనేది కువైట్ ప్రభుత్వ పురస్కారం. ఇతర దేశాలతో స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలు, విదేశీ సార్వభౌమాధికారులు, విదేశీ రాజ కుటుంబాల సభ్యులకు ఈ పురస్కారాన్ని కువైట్ అందజేస్తుంది. గతంలో బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జ్‌బుష్ వంటి విదేశీ నాయకులకు బహుకరించింది. కువైట్ చక్రవర్తి షేక్ మెషల్ అల్‌అహ్మద్ అల్‌జబెర్ అల్‌సబా%ఎ%తో ప్రధానమంత్రి మోడీ ఆదివారం విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, ఫిన్‌టెక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రక్షణ రంగాల్లో ఈ చర్చలు సాగాయి. ఈ విషయాన్ని మోడీ ఎక్స్ వేదిక ద్వారా వెల్లడించారు. చర్చలు అద్భుతమని వర్ణించారు. 'ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు అనుగుణంగా, మా భాగస్వామ్యాన్ని వ్యూహాత్మకంగా పెంచాం. అలాగే రాబోయే కాలంలో మా స్నేహం మరింత అభివృద్ధి చెందుతుందని నేను ఆశాభావంతో ఉన్నాను' అని కూడా మోడీ ఎక్స్ పోస్టులో తెలిపారు. అలాగే, మోడీ, చక్రవర్తి మధ్య చర్చలు ఇరు దేశాల సంబంధాలను 'నూతన శిఖరాలకు' తీసుకుళ్లే మార్గాలను అన్వేషించడంపై దృష్టి సారించాయని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

## కుప్పకూలిన హెలికాప్టర్ .. నలుగురు మృతి

అంకారా : దట్టమైన పొగమంచు కారణంగా హెలికాప్టర్ అంబులెన్స్ కుప్పకూలిన ఘటన టర్కీలో జరిగింది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో నలుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. మొగ్లా ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ నుండి హెలికాప్టర్ అంబులెన్స్ టేకాఫ్ అవుతుండగా కుప్పకూలిందని, ఈ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లు, ఓ వైద్యుడు, మరో వైద్య సిబ్బంది మరణించారని ఆరోగ్య శాఖ ఓప్రకటనలో తెలిపింది. హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా ఆస్పత్రి భవనంలోని నాలుగవ అంతస్థును ఢీకొనడంతో కూలిపోయిందని పేర్కొంది. భవనంలోపల ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని మొగ్లా గవర్నర్ పేర్కొన్నారు. దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదం జరిగి వుండవచ్చని, ఘటనపై దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు. ఆస్పత్రి భవనం ఎదుట హెలికాప్టర్ శకలాలు పడ వున్న దృశ్యాలు మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఐరాస కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ లోకుర్



న్యూఢిల్లీ : ఐక్యరాజ్యసమితి ఇంటర్నల్ జస్టిస్ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి.లోకుర్ నియమితులయ్యారు. ఈ నియామకం వెంటనే అమలులోకి వచ్చింది. 2028 నవంబర్ 12వ తేదీ వరకూ జస్టిస్ లోకుర్ పదవిలో కొనసాగుతారు. న్యాయ వ్యవస్థలో లోకుర్ అనుభవాన్ని, నైపుణ్యాన్ని గుర్తించిన ఐరాస ప్రధాన కార్యదర్శి అంటోనియో గుట్టెరెన్ ఆయనను ఈ పదవిలో నియమించారు. ఐరాస కౌన్సిల్‌లో ప్రపంచ దేశాలకు చెందిన న్యాయ నిపుణులు సభ్యులుగా ఉంటారు. వీరిలో ఉరుగ్వేకు చెందిన కార్మెన్ ఆర్టిగస్, ఆస్ట్రేలియాకు చెందిన రోసాలీ బాల్కిన్, ఆస్ట్రియాకు చెందిన స్టీఫన్ బ్రెజీనా, అమెరికాకు చెందిన జే పోజెనెల్ వంటి న్యాయ కోవిదులు ఉన్నారు. 1953లో జన్మించిన లోకుర్ 2012 జూన్ 4వ తేదీ నుంచి 2018 డిసెంబర్ 30న పదవీవిరమణ చేసే వరకూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. 2019లో ఫిజి సుప్రీంకోర్టు నాన్‌రెసిడెంట్ ప్యానల్ జడ్జిగా నియమితులు కావడం గమనార్హం. విదేశానికి చెందిన అత్యున్నత న్యాయస్థానంలో పదవిని పొందిన తొలి భారతీయ న్యాయమూర్తి జస్టిస్ లోకుర్. ఐరాస న్యాయ వ్యవస్థ పాలనలో స్వతంత్రత, వృత్తి నిపుణత, జవాబుదారీతనం ఉండేలా చూడడంలో ఇంటర్నల్ జస్టిస్ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఐరాసలో నిష్పాక్షికత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కౌన్సిల్ చేస్తున్న ప్రయత్నాలను చైర్‌పర్సన్‌గా జస్టిస్ లోకుర్ పర్యవేక్షిస్తారు.

# గణతంత్ర వేడుకల్లో ఢిల్లీ శకటానికి నో ఛాన్స్

న్యూఢిల్లీ : రిపబ్లిక్ డే-2025 వేడుకల్లో ప్రదర్శించటం కోసం ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించిన శకటాన్ని నిపుణుల కమిటీ ఆమోదించలేదు. దీంతో ఈ సారి రిపబ్లిక్ వేడుకల్లో ఢిల్లీ శకటం కనబడే అవకాశాలు లేవు. ఇక మిజోరాం, సిక్కింలు ఈ సారి వేడుకల్లో పాల్గనలేమని చెప్పాయి. వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న గణతంత్ర్య వేడుకలకు రోస్టర్‌లో మొదట ఎంపిక చేసిన 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల నిపుణుల కమిటీ సమావేశానికి లక్షద్వీప్‌తో పాటు అండమాన్ నికోబార్ దీవుల అధికారులు రాలేదని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. 'నిపుణుల కమిటీ థీమ్, కాన్సెప్ట్, డిజైన్‌లు, విజువల్ ఎలిమెంట్స్‌లోని పలు అంశాలను పరిశీలిస్తుంది. రోస్టర్‌లోని 15 రాష్ట్రాలు, యూటీలలో, నిపుణుల కమిటీ ఢిల్లీ శకటం ప్రతిపాదనను ఆమోదించలేదు" అని వివరించాయి. కాగా, గత రెండు దశాబ్దాల్లో ఢిల్లీ ఏడు సార్లు తన శకటాన్ని ప్రదర్శించింది. దీంతో ఢిల్లీకి శకటం ఎంపికలో వివక్ష చూపుతున్నారనే వాదనలూ ఇప్పటికే ఉన్నాయి. రిపబ్లిక్‌డే-2024 వేడుకలకు ముందు ఢిల్లీ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు ఇవే ఆరోపణలు చేశాయి. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్ష కొనసాగుతున్నదనీ, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపి పాలిత రాష్ట్రాలు మాత్రం వరుసగా ఎంపికవుతున్నాయనే వాదనలూ ఉన్నాయి.

# రైతు నాయకుడు దల్లేవాల్ పరిస్థితి విషమం



చండీగఢ్: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని కోరుతూ గత నాలుగు వారాలుగా నిరాహార దీక్ష చేస్తున్న పంజాబ్ రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ పరిస్థితి విషమించినట్లు వైద్యులు తెలిపారు. పంజాబ్‌లోని సంగ్రూర్ జిల్లా ఖానౌరీ సరిహద్దు దగ్గర ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆదివారం నాటికి 27వ రోజుకు చేరింది. దల్లేవాల్‌కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆయనకు గుండె ఆగిపోవడం బహుళ అవయవ వైఫల్యం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించడం ప్రాథమిక హక్కు లాంటిదని గురువారం ప్రధాని నరేంద్ర మోడీకి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పంటలపై ఎంఎస్‌పికి చట్టబద్ధమైన హామీతో సహా ఆందోళన చేస్తున్న రైతుల డిమాండ్లను ఆమోదించాలని కేంద్రాన్ని ఒత్తిడి చేసేందుకు 70 ఏళ్ల దల్లేవాల్ నవంబర్ 26 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వైద్యుల సలహా మేరకు ఆదివారం నాడు వేదికపైకి రాలేదని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్నవారిపై దూసుకెళ్లిన ట్రక్

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులతో సహా ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పూనె నగరంలో వాఘోలి చౌక్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపై డంపర్ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి అని జోన్ 4 డిప్యూటీ కమిషనర్ హిమ్మత్ జాదవ్ మీడియాకు తెలిపారు. డ్రైవర్ మద్యం సేవించి ట్రక్కును నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. డ్రైవర్‌పై మోటార్ వాహన చట్టం, భారత న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఆయన అన్నారు. ఈ కేసుపై విచారణ ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

# 'బాల్య వివాహాలు'పై వెనక్కి తగ్గని అస్సాం



గౌహతి : బాల్య విహహాల కేసులపై ఎన్ని విమర్శలు వస్తున్నా అస్సాంలోని బిజెపి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా మూడో విడత కేసుల్లో 416 మందిని అరెస్టు చేసింది. ఈ కేసుల అరెస్టులో భాగంగా శనివారం అర్ధరాత్రి వేళ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 416 మందిని అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి ఈ అరెస్టులు చేయడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. మూడో విడతలో భాగంగా ఈ నెల 21 రాత్రి నుంచి 22వరకు మొత్తంగా 335 కేసులు నమోదు చేసిన పోలీసులు 416మందిని అరెస్టు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ప్రకటించారు. బాల్య వివాహం చేసుకున్నా.. అందుకు సహకరించినా కేసులు నమోదు చేసినా అస్సాం ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. ఈ వివాహాలు ఎన్ని ఏళ్ల క్రితం జరిగినా కూడా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తోంది. ఫిర్యాదులు లేకపోయినా కూడా చర్యలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒక మతం వారిని లక్ష్యంగా చేసుకునే ఈ కేసులు నమోదవుతున్నాయని విమర్శలు వస్తున్నా అస్సాం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మొదటి విడతలో 4,515 కేసుల్లో 3,483మందిని అరెస్టు చేయగా.. రెండో దశలో 710 కేసుల్లో 915మందిని అరెస్టు చేశారు. తాజాగా మరో 335 కేసులు బనాయించి, 416మందిని అరెస్టు చేయడం గమనార్హం.

# ఎన్‌డిఎలో చేరే ప్రసక్తే లేదు..

శ్రీనగర్: బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో చేరే ప్రసక్తే లేదని నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సి) తేల్చి చెప్పింది. ఇటీవలి జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌సి విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్‌డిఎ కూటమిలో చేరనుందని ఓ మీడియాలో కథనం వెలువడింది. దీన్ని పార్టీ కొట్టిపారేసింది. నిరాధారమైనదిగా పేర్కొంది. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో చేసిన ఈ వాదనలు పచ్చి అబద్ధమని స్పష్టం చేసింది."ఇటువంటి నిరాధార వదంతులను వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యం. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కలిసినట్లు చెబుతున్న బిజెపి నాయకుల పేర్లను బహిర్గతం చేయాలి. లేకపోతే.. బహిరంగ క్షమాపణ చెప్పి, ఆ కల్పిత కథనాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవు" అని 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. కాగా, కేంద్ర హౌంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా భేటీ అయ్యారు. ఈ సమావేశం గురించి మీడియా సహా అందరికీ తెలిసిందేనని సాదిక్ అన్నారు. ఈ భేటీపై ఇతరత్రా వాదనలు చేస్తే మాత్రం.. వాటిని రుజువు చేయాల్సి ఉంటుందని సవాల్ విసిరారు.

# మామిడి ఆకుల వల్ల అన్ని రకాల ప్రయోజనాలా!

మామిడి ఆకుల వల్ల ఎన్నో రకాల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వీటిని తరచుగా తీసుకోవాలని చెప్తున్నారు. మామిడి ఆకులు అనగానే చాలామందికి గుర్తుకు వచ్చేది తోరణాలు. వీటిని తోరణాల కోసం మాత్రమే ఉపయోగిస్తారని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ మామిడి ఆకుల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం చాలామందికి తెలియదు. మామిడి ఆకుల పుష్కలమైన ఔషధాలను కలిగి ఉంటాయి. ఇవి ఎన్నో రకాల అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయట. మన పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే ఈ మామిడి ఆకుల వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మామిడి ఆకులు కడుపులో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. శరీరంలోని అదనపు కేలరీలను బర్న్ చేసి లావు తగ్గేలా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని కూడా కంట్రోల్ చేస్తాయి. ఉబ్బరం, వాపు, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు కూడా తొలగిపోతాయట. అంతేకాదు, మామిడి ఆకులు ఊబకాయం, మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బుల నుంచి



రక్షిస్తాయని చెబుతున్నారు. మామిడి ఆకులలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి, ఫ్లేవనాయిడ్లు , శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కడుపులో అల్సర్లను తగ్గించి, జీర్ణక్రియ మెరుగయ్యేలా మామిడి ఆకులు చేస్తాయి. మామిడి ఆకులలో ఉండే మాంగిఫెరిన్ యాంటీ మైక్రో బయల్ ఏజెంట్ గా పనిచేస్తుందట. ఇది రక్తంలోని చక్కర స్థాయిలను నియంత్రించడంలో ప్రభావంతంగా పనిచేస్తుందట. మామిడి ఆకులను నీళ్లలో వేసి మరిగించి ఆ నీటిని రాత్రంతా ఉంచి ఉదయాన్నే వడకట్టుకుని ఖాళీ కడుపుతో తాగితే మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. లేత మామిడి ఆకులు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధంగా పనిచేస్తాయట. మధుమేహ వ్యాధిగ్రస్తులు లేత మామిడి ఆకులను నమిలి తిన్నా, లేదా మామిడి ఆకులను మరిగించి కషాయంలా తీసుకున్న మధుమేహం అదుపులో ఉంటుందట. మామిడి ఆకులలో ఉండే యాంటీ కార్సినోజెనిక్ లక్షణాలు క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. మామిడి ఆకులు రక్తనాళాలను బలపరిచి రక్తపోటును నియంత్రించడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. మామిడి ఆకుల టీ తయారు చేసుకుని తాగిన, మామిడి ఆకులను మరిగించి ఆ నీటితో స్నానం చేసిన ఒత్తిడి తగ్గుతుందని చెబుతున్నారు. మామిడి ఆకుల్లో ఉండే ఫ్లేవనాయిడ్లు జుట్టుకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. జుట్టు నెరిసిపోకుండా ఇవి కాపాడతాయి. ఇవి కొలాజిన్ ఉత్పత్తికి కూడా ఎంతగానో ఉపయోగపడతాయి. మామిడి ఆకులతో టీ, ఆకులను మరిగిస్తే వచ్చే రసం, ఆకులను ఎండబెట్టి పొడిగా చేసుకుని కూడా వాడుకోవచ్చుట.

# యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే బ్రోకోలి..



బ్రోకోలి ఆరోగ్యకరమైన కూరగాయ. ఇందులో విటమిన్‌లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. దీని సలాడ్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే, బ్రోకలీలో అనేక పోషకాలు దాగి ఉన్నాయి. ముఖ్యంగా విటమిన్ ఎ, సి, కె, మినరల్స్, పొటాషియం, ఫాస్పరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బ్రకోలీ ప్రయోజనాల గురించి తెలిస్తే ఎగిరిగంతేస్తారని నిపుణులు చెబుతున్నారు. బ్రోకలీలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. బ్రకోలీ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌తో పోరాటానికి సహాయపడుతుంది. బ్రకోలీ జీర్ణక్రియను మెరుగుపరచడానికి మరియు గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బ్రోకలీలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బ్రకోలీ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌తో పోరాటానికి సహాయపడుతుంది. బ్రకోలీ జీర్ణక్రియను మెరుగుపరచడానికి మరియు గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

బ్రోకలీలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. బ్రోకలీలో ఉండే కాల్షియం, విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఎముకలను బలంగా, దృఢంగా చేస్తుంది. బ్రోకలీలో ఉండే విటమిన్ కె మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది వృద్ధాప్యంతో వచ్చే మెదడు క్షీణతను నివారించడంలో కూడా సహాయపడుతుంది. బ్రోకలీలో ఉండే ల్యూటిన్ కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇవి వయస్సు-సంబంధిత మాక్యులర్ డిజెనరేషన్ వంటి కంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. బ్రోకలీలో ఉండే ఫైబర్ మనకు ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బ్రోకలీలో ఉండే విటమిన్ సి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా అలాగే కాంతివంతంగా చేస్తుంది.

# ఆరోగ్యకరమైన చర్మం కోసం ఈ వేగన్ సబ్బును ఉపయోగించండి

నేడు మార్కెట్లో అనేక రకాల సబ్బులు అందుబాటులో ఉన్నాయి, వాటిలో కొన్ని మీ చర్మానికి హాని కలిగిస్తాయి. దీని బదులు కెమికల్ ఉత్పత్తులను సహజసిద్ధమైన ఉత్పత్తులతో భర్తీ చేసి చర్మాన్ని కాంతివంతంగా , అందంగా మార్చుకోవచ్చు. సహజంగా రూపొందించిన శాకాహారి సబ్బులను ఉపయోగించడం ద్వారా మొటిమలు , మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యల ప్రమాదం ఉండదు. చర్మం ఆరోగ్యంగా , మృదువుగా ఉండేందుకు మనందరం వివిధ రకాల సబ్బులను ఉపయోగిస్తాము. ఈ రోజుల్లో, ప్రజలు సబ్బులకు బదులుగా బాడీ వాష్‌లు , షవర్ జెల్స్ వంటి ఉత్పత్తులను కూడా ఉపయోగిస్తున్నారు. తరచుగా వ్యక్తులు తమ చర్మానికి ఏ సబ్బు మంచిదో చూడకుండా తమకు దొరికిన సబ్బునే వాడుతుంటారు. మార్కెట్‌లో లభించే ఖరీదైన సబ్బులే తమ చర్మానికి మంచివని చాలా మంది అనుకుంటారు.నేడు మార్కెట్లో అనేక రకాల సబ్బులు అందుబాటులో ఉన్నాయి, వాటిలో కొన్ని మీ చర్మానికి హాని కలిగిస్తాయి. దీని బదులు కెమికల్ ఉత్పత్తులను సహజసిద్ధమైన ఉత్పత్తులతో భర్తీ చేసి చర్మాన్ని కాంతివంతంగా , అందంగా మార్చుకోవచ్చు. సహజంగా రూపొందించిన శాకాహారి సబ్బులను ఉపయోగించడం ద్వారా మొటిమలు , మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యల ప్రమాదం ఉండదు. కలబంద సబ్బు దాని అద్భుతమైన



ఆరోగ్య లక్షణాలకు విలువైనది. ఇది చర్మాన్ని మెరుగుపరచడానికి, మంటను తగ్గించడానికి , తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. సహజ కాంతి , యాంటీ-ఆక్సిడెంట్లతో సమృద్ధిగా, ఇది కళ్ల చుట్టూ ఉన్న సన్నని , సున్నితమైన చర్మానికి ఎక్కువ నష్టం కలిగించకుండా కళ్ల కింద చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. కలబంద సబ్బు కళ్ల కింద నల్లటి వలయాలను, మచ్చలను తొలగిస్తుంది. డార్క్ సర్కిల్స్ కాకుండా, ఎక్కువ గంటలు టీవీ లేదా కంప్యూటర్ చూడటం వల్ల వచ్చే కంటి నొప్పిని కూడా ఇది తగ్గిస్తుంది. సబ్బు తయారీలో ముఖ్యమైన నూనెలు ముఖ్యమైనవి. ఇది సహజ వాసన , చికిత్సా ప్రయోజనాలను అందిస్తుంది. వాటి మొక్కల ఆధారిత లక్షణాలు చర్మానికి పోషణ, విశ్రాంతి , నయం. ఉదాహరణకు, లావెండర్ ఆయిల్ ఓదార్పునిస్తుంది, అయితే టీ ట్రీ ఆయిల్ యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ నూనెలు సబ్బు యొక్క సువాసనను పెంచుతాయి, వాటిలోని అరోమాథెరపీ స్నానం చేసేటప్పుడు గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఆరెంజ్ పీల్ సోప్ ముఖానికి సహజమైన కాంతిని ఇస్తుంది. చర్మంపై మొటిమల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజ్ పీల్ సోప్ చర్మాన్ని తేమగా మారుస్తుంది. చర్మాన్ని బాగా శుభ్రపరుస్తుంది.

# తింటే కొవ్వు వెన్నలా కరగాల్సిందే..

సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే ఆరోగ్యం క్షీణిస్తుంది.. కొలెస్ట్రాల్ అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ వంటి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు దారితీస్తుందని మనందరికీ తెలుసు.. అటువంటి పరిస్థితిలో ఒక ప్రత్యేక పండు మీకు సహాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఆ పండు ఏంటో తెలుసుకోండి.. ప్రస్తుత కాలంలో శరీరంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య ప్రాణాంతకంగా మారుతోంది.. ఇది సైలెంట్ కిల్లర్.. ఆరోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది.. వాస్తవానికి.. సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే.. ఆరోగ్యం క్షీణిస్తుంది.. శరీరంలోని హై కొలెస్ట్రాల్ (అధిక కొవ్వు) అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ధమని వ్యాధి, ట్రిపుల్ నాళాల వ్యాధి వంటి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. అటువంటి పరిస్థితిలో, హైకొలెస్ట్రాల్ ను నియంత్రించేందుకు ఒక ప్రత్యేక పండు మీకు సహాయం చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి అవకాడో తినవచ్చని డైటీషియన్లు పేర్కొంటున్నారు. దీనివల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. వాస్తవానికి అవకాడో



ఖరీదైన పండు.. అయితే గత కొన్నేళ్లుగా ఈ పండును తినే ట్రెండ్ పెరిగింది.. ఇది గుండె, కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరం మొత్తం అభివృద్ధికి కూడా ఇది చాలా సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అవకాడోలో పొటాషియం, విటమిన్లు బి, ఇ, సి కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మధ్యస్థ పరిమాణంలో ఉన్న అవోకాడోలో సుమారు 240 కేలరీలు, 13 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 3 గ్రాముల ప్రోటీన్, 22 గ్రాముల కొవ్వు (15 గ్రాముల మోనోశాచురేటెడ్, 4 గ్రాముల బహుళఅసంతృప్త, 3 గ్రాముల సంతృప్త కొవ్వు ఉంటుంది), 10 గ్రాముల ఫైబర్, 11 మిల్లీగ్రాముల సోడియం ఉంటాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది చాలా సహాయకారిగా ఉండటానికి ఇదే కారణం.

# గర్భిణీలు మటన్ లివర్ తింటే ఏమవుతుంది?



మాంసం తినేవారికి లివర్ కూడా ఇష్టంగానే తింటారు. ఇందులో అధిక పోషకాలతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. కానీ, గర్భిణీ స్త్రీలు దీనిని తినకుండా ఉండటమే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయాలుగా కొన్ని ఆహారాలను సూచిస్తున్నారు. జంతువుల్లో ఉండే లివర్‌లో ఐరన్, ప్రోటీన్, విటమిన్ B12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

అందుకే దీన్ని సూపర్ ఫుడ్‌గా ప్రచారం చేస్తారు. యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా కాలేయంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని ధ్రువీకరించింది. రక్తహీనతను నివారించడానికి ఐరన్ చాలా ముఖ్యం. న్యూరల్ ట్యూబ్ లోపాలను నివారించడానికి ప్రోటీన్? కీలకం. అయినప్పటికీ గర్భిణీ స్త్రీలకు ఇది అంతగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. మితంగా తిన్నా కూడా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. లివర్ తినడం వల్ల అభివృద్ధి చెందుతున్న శిశువుకు ప్రమాదకరమని చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఏ అధికంగా ఉండటమే ఇందుకు కారణం. యూఎస్‌డీఏ ప్రకారం గర్భిణీ స్త్రీలకు విటమిన్ ఏ రోజుకు 8,000 IU అవసరమని నిర్ధారించింది. కానీ, కేవలం 100 గ్రాముల చికెన్ లివర్‌లో 11,100 IU విటమిన్ ఏ ఉంటుంది. మటన్ లేదా బీఫ్ లివర్‌లో ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. అయితే, ఈ ప్రయోజనాలను ఇతర ఆహార పదార్థాల నుంచి పొందవచ్చు.

విటమిన్ ఏ ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ అధిక మొత్తంలో అది హానికరం అని వైద్యులు చెబుతున్నారు. లివర్?లో పెద్ద మొత్తంలో విటమిన్ ఏ లేదా రెటినోల్‌ను కలిగి ఉంటుంది, ఇది ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే విషపూరితం అవుతుందని హెచ్చరిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు లివర్? తినడం ఎందుకు నివారించాలో వివరిస్తూ యూపీకి చెందిన గైనకాలజిస్ట్? డాక్టర్ అగర్వాల్ ఇలా అన్నారు. “లివర్?లోని అధిక విటమిన్ ఏ కంటెంట్ ఉంటుంది. అధిక రెటినోల్తో ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతాయి. అంటే అభివృద్ధి చెందుతున్న పిండంలో వైకల్యం కలిగిస్తుంది” అని చెప్పారు.

# చలికాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే..




జామపండులో కేలరీలు తక్కువ, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చాలా సేపు పొట్ట నిండుగా ఉంచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చలికాలం రాగానే మనలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ సీజన్‌లో జలుబు, దగ్గు వంటి వ్యాధులు సర్వసాధారణం. అయితే రుచిగా ఉండటమే కాకుండా మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేసే పండు ఉందని మీకు తెలుసా. ఈరోజు మనం జామ కాయ గురించి మాట్లాడుకుంటున్నాం.

జామ విటమిన్ సి అద్భుతమైన మూలం. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చలికాలంలో జామపండు తినడం వల్ల జలుబు, దగ్గు వంటి వ్యాధులను సులభంగా దూరం చేసుకోవచ్చు. జామపండు తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చో? దానిని ఎలా తినవచ్చో ఇక్కడ తెలుసుకుందాం. జామపండులో పుష్కలంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను సక్రమంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జామపండులో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి వ్యాధుల నుంచి కాపాడుతుంది. జామకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. జామపండులో కేలరీలు తక్కువ, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చాలా సేపు పొట్ట నిండుగా ఉంచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామపండులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది. జామపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. చర్మాన్ని బలంగా, ఫ్లెక్సిబుల్‌గా చేస్తుంది. ఇది సూర్య కిరణాల వల్ల చర్మాన్ని దెబ్బతినకుండా కాపాడుతుంది.

# పార్ట్1-సీజ్‌ఫైర్'కు ఏడాది పూర్తి

## పార్ట్ 2 'శౌర్యాంగ పర్వం' రిలీజ్ ఎప్పుడంటే?

భారీ తారాగణం, కాన్వాస్, అబ్బురపరిచే యాక్షన్ సన్నివేశాలతో సలార్ సినిమా యాక్షన్ జోనర్‌లో సరికొత్త పంథాను క్రియేట్ చేసింది. ప్రభాస్ మాస్ అప్పీల్, పృథ్వీరాజ్ సుకుమారన్ పెర్ఫామెన్స్ సహా అన్నీ ఎలిమెంట్స్ దీన్ని ఓ కల్ట్‌మూవీగా నిలబెట్టింది. ఓటీటీ మాధ్యమంలో 'సలార్: పార్ట్1–సీజ్‌ఫైర్' 300 రోజుల పాటు ట్రాప్ ట్రెండింగ్‌లో నిలవటం విశేషం. ఇది సినిమా ప్రేక్షకుల మనసుల్లో సంపాదించుకున్న స్థానం, తిరుగులేని విజయానికి తార్కాణంగా నిలిచింది. అలాగే ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రీ రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టుకుంది. 'సలార్: పార్ట్1–సీజ్‌ఫైర్' అనేక ఊహించన మలుపులు తిరుగుతూ సీక్వెల్‌గా 'సలార్ పార్ట్2: శౌర్యాంగ పర్వం' రానుందని ఆశ్చర్యపరిచింది. ఈ రెండో భాగానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ సలార్ చిత్రాన్ని నిర్మించారు. ప్రభాస్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించగా శ్రుతీ హాసన్, జగపతి బాబు, శ్రియా రెడ్డి తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో మెప్పించారు. 'సలార్: పార్ట్1–సీజ్‌ఫైర్' ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా హొంబలే ఫిల్మ్స్ 'సలార్ పార్ట్2: శౌర్యాంగ పర్వం' షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని తెలియజేసింది. ఇక ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఒక అరడజనకు పైగా సినిమాలున్నాయి. సలార్ పార్ట్ –2, కల్కి–2 సినిమాలతో పాటు ది రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ మూవీస్ ఉన్నాయి.



# అభిమానులకు అల్లు అర్జున్ కీలక రిక్వెస్ట్!



ప్రముఖ నటుడు అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు కీలక సూచన చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే విధంగా పోస్టులు వేయవద్దని సూచించారు. ఫ్యాన్స్ ముసుగులో గత కొన్ని రోజులుగా ఫేక్ ఐడీ, ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. నెగెటివ్ పోస్టులు వేస్తున్న వారికి దూరంగా వుండాలని నా ఫ్యాన్స్‌కు సూచించారు. సంధ్య థియేటర్ వ్యవహారం కొత్త మలుపు తీసుకున్నది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌పై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. థియేటర్‌లో ఒక తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయాడని విమర్శించారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లి, రోడ్‌షో, ర్యాలీ నిర్వహించినట్లు వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని అల్లు అర్జున్ స్పష్టంచేశారు. అయితే, తనపై వస్తున్న విమర్శలపై అల్లు అర్జున్ తోసిపుచ్చారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని వాపోయారు. థియేటర్ వద్ద జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నానని, చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే ప్రయత్నం జరుగుతుందని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.




# రామ్ చరణ్ దెబ్బతో ఇండస్ట్రీ రేంజ్, లెక్కలు మారిపోయినట్టే.!

ఇండస్ట్రీ రేంజ్ మారిపోయింది.. లెక్కలు మారుతున్నాయి.. పెద్ద సినిమాలు వస్తే అంతా ముందుగా మాట్లాడుతున్నది కలెక్షన్ల గురించే. మరీ ముఖ్యంగా %ఖూ% ప్రీమియర్స్‌లో ఎంత వస్తున్నాయనే చర్చ కూడా షురూ అయింది. మరిప్పుడు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ అక్కడే జరగబోతుంది. మరి రామ్ చరణ్ ముందు ఏయే టార్గెట్స్ ఉన్నాయి..? వాటిని గేమ్ ఛేంజర్ అందుకుంటాడా..? గేమ్ ఛేంజర్ ప్రమోషన్స్ కాస్త ఆలస్యంగా మొదలయ్యాయేమో కానీ ఒక్కసారి మొదలయ్యాక మాత్రం ఎక్కడా తగ్గట్లేదు మేకర్స్
మరి రామ్ చరణ్ ముందు ఏయే టార్గెట్స్ ఉన్నాయి..? వాటిని గేమ్ ఛేంజర్ అందుకుంటాడా..? గేమ్ ఛేంజర్ ప్రమోషన్స్ కాస్త ఆలస్యంగా మొదలయ్యాయేమో కానీ ఒక్కసారి మొదలయ్యాక మాత్రం ఎక్కడా తగ్గట్లేదు మేకర్స్. ఓవర్సీస్ ఆడియన్స్‌ను ఆకట్టుకోడానికి అక్కడే ఈవెంట్ ప్లాన్ చేసారు గేమ్ ఛేంజర్ టీం. ఇది అక్కడ కలెక్షన్లు పెంచడంలోనూ యూజ్ కానుంది. రీసెంట్‌గా వచ్చిన పెద్ద సినిమాలు ఓవర్సీస్‌లో ప్రీమియర్స్ నుంచే రికార్డులు తిరగరాసాయి. దేవరకు ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే 3.77 మిలియన్ వస్తే.. పుష్ప 2కు 4.33 మిలియన్, కల్కి 2898 ఏడికి 5.56 మిలియన్ డాలర్స్ వచ్చాయి. గేమ్ ఛేంజర్‌కు ఓవర్సీస్‌లో ఓపెనింగ్స్ పరీక్ష మొదలైందిప్పుడు. ఇది ఏ స్థానంలో ఉంటుందా అనే చర్చ మొదలైంది ట్రేడ్ వర్గాల్లో..! చరణ్‌కు ఓవర్సీస్ మార్కెట్ ఎక్కువే. పైగా శంకర్ సినిమాలు అక్కడ రప్ఫాడిస్తుంటాయి. దిల్ రాజు బ్రాండ్ ఎలాగూ ఉంది. ఈ ముగ్గురూ కలిసి ఎన్ని మిలియన్స్ ఓపెనింగ్ తీసుకొస్తారనేది ఆసక్తికరంగా మారిందిప్పుడు. జనవరి 9న భారీగా ప్రీమియర్స్ పడనున్నాయి.

# రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు పక్కా

## గేమ్ ఛేంజర్ సినిమాకు సుకుమార్ ఫస్ట్ రివ్యూ



గేమ్ ఛేంజర్ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'శంకర్ గారు చేసిన స్నేహితుడు సినిమాకు గెస్టుగా వెళ్లాను. ఆ టైంలో ఆయనతో మాట్లాడేందుకు కూడా చాలా టెన్షన్ పడ్డాను. నాతో కాకపోయినా ఎవరితో అయినా సరే ఓ తెలుగు సినిమా చేయండని అడుగుదామని కూడా అడగలేకపోయాను. కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా.. క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ గారు అలా.. డైరెక్టర్లకే డైరెక్టర్ ఆయన. అలాంటి శంకర్ గారితో పని చేయడం నా అదృష్టం. నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ గారు అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. అలాంటి సుకుమార్ గారు మా ఈవెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజు గారితో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు. సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. 'ఓవర్సీస్ ఆడియెన్స్ తెలుగు సినిమాల్ని ఎక్కువగా ఆదరిస్తుంటారు. వన్ నేనొక్కడినే మూవీని ఇక్కడి ఆడియెన్స్ ఆదరించి ఉండకపోతే నాకు నెక్ట్స్ సినిమాలు వచ్చేవి కావు. దిల్ రాజు గారు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్ రాజు గారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. శంకర్ గారి చేతుల మీదుగా ఫిల్మ్ ఫేర్ అవార్డు తీసుకున్నాను. చిరంజీవి గారు ఎందుకు శంకర్ గారితో సినిమా చేయలేదు.. శంకర్ గారు ఎందుకు తెలుగు సినిమా చేయడం లేదు? అని అనుకునేవాళ్లం. కానీ శంకర్ గారితో రామ్ చరణ్ సినిమా అని తెలియడం తెగ ఆనంద పడ్డాను. ఈ విషయాన్ని రామ్ చరణ్ మొదటగా నాకే చెప్పినట్టున్నాడు. సూర్య తీసిన ఖుషి నాకు చాలా ఇష్టం. రైటర్‌గా వచ్చి డైరెక్టర్‌గా చేశా. ఖుషి సినిమాను రిఫరెన్సుగా పెట్టుకున్నాను. అంజలి మా ఊరు అమ్మాయి. చాలా బాగా నటించారు. నేను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తమన్ సాయం చేశాడు. కానీ అది నేను వాడుకోలేకపోయాను. ఓ హీరోతో సినిమా చేసినప్పుడు ఆ హీరోని ఎక్కువగా ప్రేమిస్తాను. రంగస్థలం అయిపోయాక కూడా ఆ అనుబంధం రామ్ చరణ్‌తో మాత్రమే కొనసాగింది. రామ్ చరణ్‌తో ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాను. చిరంజీవి గారితో కలిసే ఈ గేమ్ చేంజర్ చూశాను. ఫస్ట్ హాఫ్ అద్భుతం.. ఇంటర్వెల్ బ్లాక్ బస్టర్.. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్.. జెంటిల్మెన్, భారతీయుడు చిత్రాలను ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ చేశాను. రంగస్థలం తరువాత రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు వస్తుందని అనుకున్నాను. కానీ రాలేదు. ఇక గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుంది' అని అన్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ.. 'డల్లాస్‌లో ఈవెంట్ గురించి రాజేష్‌తో మాట్లాడాం. అద్భుతంగా ఆర్గనైజ్ చేశారు. ఈవెంట్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. 1998లో ఒకే ఒక్కడు సినిమాతో మా జర్నీ ప్రారంభం అయింది. శంకర్ గారు, చంద్రబాబు గారి చేతుల మీదుగా వంద రోజుల షీల్డ్ తీసుకున్నాం.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332